విశాలాంధ్ర కృష్ణా జిల్లా

4వ వార్డులో కొనసాగిన 'గడపగడపకు మన ప్రభుత్వం'

మాట్లాడుతున్న మాజీ మంత్రి కొడాలి

విశాలాంధ్ర - గుడివాడ : స్థానిక 4వ వార్డులో 2వ రోజు మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అధికార యంత్రాంగంతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.జె సంపత్‌కుమార్, వైసీపి పట్టణాధ్యక్షుడు గొర్ల శ్రీను, పాలేటి చంటి, వార్డు పెద్దలు రావుకోల్లు సుబ్రహ్మణ్యం, నాగమల్లేశ్వరరావు, పలు శాఖల ప్రభుత్వ అధికారులు, సచివాలయం సిబ్బంది, పాల్గొన్నారు.

డీఈవో ఖాతా నుంచి రూ.4.9లక్షలు మాయం

విశాలాంధ్ర, మచిలీపట్నం: బ్యాంకు ఖాతాకు గూగుల్‌పే, ఫోన్ పే లింక్ చేయలేదు. కాని ఖాతాలోంచి రూ.4.9 లక్షలు మాయమయ్యాయి. అది కూడా సామాన్యుని ఖాతా నుంచి కాదు. సాక్షాత్తు జిల్లా విద్యాశాఖాధికారిణి ఖాతా నుంచే నగదు చోరీకి గురయ్యాయి. చిలకలపూడి ఎస్ఐ జనార్ధన్ తెలిపిన వివరాల ప్రకారం జిల్లా విద్యాశాఖాధికారిణి తాహెరా సుల్తానా బ్యాంకు సాలరీ ఖాతా నుంచి ఇటీవలే రూ.35వేలు డ్రా అయినట్లు సందేశం వచ్చింది. అనుమానంతో గత సంవత్సర కాలంగా బ్యాంకు అకౌంట్ స్టేట్‌మెంట్‌ను పరిశీలించగా పలు దఫాలుగా డబ్బు డ్రా అయినట్లు గుర్తించారు. రూ.3వేలు, రూ.5వేలు ఇలా పలు దఫాలుగా రూ.4.9 లక్షలు గల్లంతైనట్లు తేలింది. డీఈవో బ్యాంకు ఖాతాకు ఫోన్‌పే, గూగుల్ పే లింక్ చేయకపోయినా వాటి ద్వారానే డబ్బు డ్రా అయినట్లు గుర్తించారు. ఖాతా నుంచి డబ్బు డ్రా అయినపుడు ఎటువంటి సందేశాలు రాకపోవడం గమనార్హం. డీఈవో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా ఎస్పీ జాషువా సూచనల మేరకు సైబర్ టీంను రంగంలోకి దింపి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ఐ జనార్ధన్ తెలిపారు. డీఈవో ఖాతా నుంచే రూ.4.9 లక్షలు చోరీ కావటం ఉపాధ్యాయ వర్గాల్లో పెద్ద చర్చకు దారి తీసింది.

పీఆర్వోగా ఎస్ఐను నియమించిన ఎస్పీ

నూతన పీఆర్వో కిషోర్

విశాలాంధ్ర- మచిలీపట్నం: జిల్లా పోలీస్ కార్యాలయ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా ఎస్ఐ ఎండి. కిషోర్‌ను నియమిస్తూ జిల్లా ఎస్పీ పి.జాషువా ఉత్తర్వులు జారీ చేశారు. ఇకపై అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు కావలసిన సమాచారాన్ని అందించడం, పాత్రికేయులను అనుసంధానం చేయడం వంటి బాధ్యతలను కిషోర్ నిర్వహిస్తారని ఉత్తర్వులో పేర్కొన్నారు. పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించేలా కార్యకలాపాలను నిర్వహించాలని సూచించారు.

రాష్ట్రస్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు పెనుమల్లి విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-పెడన: పెడన మండలం పెనుమల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి బాలల సైన్స్ కాంగ్రెస్‌కు ఎంపికయ్యారు. ఈ విషయాన్ని మంగళవారం నాడు పాఠశాల ప్రధానోపాధ్యాయిని జీవి విజయ కుమారి స్థానిక పాత్రికేయులకు తెలిపారు. పాఠశాలకు చెందిన మురాల గాయత్రి కాగిత వాణి ప్రసన్నలు ప్రదర్శించిన ప్రాజెక్టుకు ఈ ఘనత లభించింది. మచిలీపట్నం కృష్ణా విశ్వవిద్యాల యంలో జరిగిన బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీలలో పెస్ట్ బస్టర్ కస్టర్డ్ ఆపిల్ అనే ప్రాజెక్టు అంశంలో విద్యార్థులు ఈ ఘనత సాధించారు. జిల్లా స్థాయిలో మొత్తం 37 ప్రాజెక్టులు ప్రదర్శించగా 7 ప్రాజెక్టులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యాయి. డిసెంబర్లో చిత్తూరు జిల్లా గూడూరులో జరగనున్న రాష్ట్రస్థాయి ప్రదర్శనలలో వీరు పాల్గొంటారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన వీరిని వీరికి తర్ఫీదు ఇచ్చిన సైన్సు టీచర్ కృపావర్ధన్ ను సర్పంచ్ గరికిపాటి రామానాయుడు విద్యా కమిటీ చైర్మన్ జోగి నాగరాజు ప్రధానోపాధ్యాయిని విజయ కుమారి అభినందించారు.

సంక్షేమ హస్టళ్లను నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం

- టీఎస్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ

మాట్లాడుతున్న టీఎస్ఎస్ఎఫ్ అధ్యక్షుడు నిమ్మగడ్డ

విశాలాంధ్ర - గుడివాడ : రాష్ట్ర వ్యాప్తంగా 190ఉన్న సంక్షేమ హాస్టలను 76 సంక్షేమ హాస్టలుగు కుదించి పూర్తిస్థాయిలో నిర్వీరం చేస్తు వారికి అందించవలసిన సదుపాయాలను అందిచకుండా ప్రభుత్వం చేస్తుందని టిఎన్ఎస్ఎఫ్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయం లో సత్యసాయి విలేకర్లుతో మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్‌గోపాల్ ఆదేశాలు మేరకు గుడివాడ నియోజకవర్గంలో సంక్షేమ హాస్టల్ పోరు బాట కార్యక్ర మం న్విహించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా భాధ్య తలు తీసుక్నుప్పటి నుండి ప్రభుత్వ సంక్షేమ హాస్టల్‌లో తగించడం జరిగిందన్నారు. సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతునరన్నారు. మెస్ ఛార్జిలు పెంచకపోవడం వల్ల హాస్టలలో మెయింటనెన్స్ లేకపోవడం వల్ల అన్ని అనేక సంక్షేమ హాస్టలు మూతపడుతనుయాని విమర్శించారు. ప్రభుత్వం సంక్షేమ హాస్టలో సదుపాయాలు కల్పించాలని లేని పక్షంలో డిసెంబర్ 5వ తేదిన మచిలీపట్నంలోని కలెక్టరేట్ దగ్గర శాంతియుతంగా నిరసన్న కార్యక్రమం చేస్తామాని హెచ్చరించారు. ఈ సమవేశంలో టిఎన్ఎస్ఎఫ్ నాయకులు రవితేజ, వంశీ, సురేంద్ర, సూరిబాబు, అనంత్, పాపారావు, కాజ, సాయి, వంశీ, ఎన్.వంశీ, భాను, చిన్న, ఇసాక్ పాల్గొన్నారు.

సొంత నిధులతో రహదారుల అభివృద్ధి

విశాలాంధ్ర-అవనిగడ్డ : సొంత నిధులతో గ్రామంలోని అంతర్గత రహదారులను అభివృద్ధి చేస్తున్న సర్పంచ్ లంకమ ప్రసాద్ ను పలువురు అభినందిస్తున్నారు. మండల పరిధిలోని అశ్వరావు పాలెం గ్రామంలో పాఠశాలకు వెళ్లే రహదారి గోతులమయంగా మారడంతో విద్యార్థులు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తనను నమ్మి ఓటు వేసి సర్పంచిని చేసిన గ్రామస్తులకు మెరుగైన సేవలు అందించాలనే లక్ష్యంతో. గ్రామ పంచాయతీకి ప్రభుత్వం మంజూరు చేసిన నిధులు అందుబాటులోకి రాకపోవడంతో సొంతనిధులతో గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు సర్పంచి లంకమ్మ ప్రసాద్. విద్యాలయాల అధిపతిగా ఎందరో విద్యార్థులకు విద్య అందిస్తూనే, ప్రజాప్రతినిధిగా లంకమ్మ ప్రసాద్ గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ మండలంలోనే ఆదర్శ సర్పంచిగా పేరు పొందుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా తన సొంత నిధులు రూ.2లక్షలతో రెండు అంతర్గత రహదారులను అభివృద్ధికి చర్యలు చేపట్టారు. విద్యార్థులు సర్కారు పాఠశాలకు వెళ్లే ప్రధాన అంతర్గత రహదారితో పాటు మరో అంతర్గత రహదారిని పాత ఇటుక రాయిముక్కలు, బుసక, రబ్బీషుతో రోలింగ్ చేయించి జీఎస్బీ రహదారులుగా తీర్చిదిద్దడానికి కృషి చేయడంతో గ్రామస్తులు అభినందిస్తున్నారు.

రాజశేఖరస్వామి హుండీ ఆదాయం రూ. 1.54 లక్షలు

విశాలాంధ్ర-అవనిగడ్డ : స్థానిక శ్రీరాజరాజేశ్వరి సమేత రాజశేఖరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,54,682 వచ్చినట్టు కార్యనిర్వహణాధికారి పి సీతారామయ్య తెలిపారు. ఆలయ ప్రాంగణంలో మంగళవారం ఆలయ హుండీని లెక్కించారు. మచిలీపట్నం దేవాదాయశాఖ తనిఖీదారుడు కె శ్రీనివాస్, చల్లపల్లి గ్రూపు దేవాలయాల కార్యనిర్వాహణాధికారి సిహెచ్ సుధాకర్, ఆలయ ధర్మకర్త మండలి చైర్మన్ సింహాద్రి రామనాధబాబు, ఈవో సీతారామయ్య ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

ధాన్యం సేకరణపై రైతులకు అవగాహన కల్పించాలి

కలెక్టర్ రంజిత్‌బాషా

విశాలాంధ్ర-మచిలీపట్నం: ధాన్యం సేకరణ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలని, గోనెసంచులు, రవాణా సమస్యలు ఎదురవ్వకుండా చూడాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ రంజిత్‌బాషా జాయింట్ కలెక్టర్ డా.అపరాజితసింగ్‌తో కలసి కలెక్టరేట్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తహశీల్దార్లు, వ్యవసాయ శాఖ అధికారులతో ధాన్యం సేకరణ, రీసర్వే ప్రక్రియ పురోగతిపై మండలాల వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రంజిత్‌బాషా మాట్లాడుతూ జిల్లాలోని ప్రతి తహశీల్దారు రైతుభరోసా కేంద్రాల వద్ద గ్రామ వ్యవసాయ సహాయకుల సహకారంతో బ్యానర్లు, కరపత్రాలు ముద్రించడంతో పాటు గ్రామసభలను ఏర్పాటు చేసి ధాన్యం సేకరణ విధానంపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. వరికోతకు ముందుగానే సమాచారం అందించడం, తేమశాతం 17కి మించకుండా చూడటం, ఎకరానికి 26 క్వింటాళ్ళ ధాన్యం సేకరణ, గోనెసంచులు, రవాణాకు వాహనాన్ని సమకూర్చడం వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించాలన్నారు. రబీ సాగు లేనందున ఆరుతడి పంటలకు సిద్ధమయ్యే క్రమంలో రైతులు తమ ధాన్యంను విక్రయించ డానికి తొందరపడే అవకాశం ఉన్నందున గోనెసంచుల కొరత, రవాణా సమస్యలు రాకుండా చూడాలన్నారు.

రవాణా నిమిత్తం మచిలీపట్నం, గుడివాడ, ఉయ్యూరు డివిజన్లకు ముగ్గురు కాంట్రాక్టర్లను నియమించడం జరిగిందని, దీనితో పాటుగా రైతుల సొంత ట్రాక్టర్లను సైతం ఉపయోగించుకోవాలన్నారు. రవాణాకు ఎక్కువగా రైతుల స్వంత వాహనాలను ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. ధాన్యం సేకరణ మార్చి వరకు ఉన్నప్పటికి డిసెంబర్ నెలే కీలకమన్నారు. ఆ నెలలో వరి కోతలు ముమ్మరంగా సాగి ధాన్యం సేకరణపై వత్తిడి పెరిగే అవకాశం ఉన్నందున ఇప్పటి నుంచే అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. అత్యధిక ధాన్యం సేకరణలో జిల్లా ముందు వరుసలో నిలిచిందని కలెక్టర్ అధికారులను అభినందించారు. జిల్లాలో ఇప్పటి వరకు 316 రైతు భరోసా కేంద్రాల ద్వారా 139 మిల్లులకు 17860 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామ న్నారు. ధాన్యం సేకరణ నిమిత్తం 32.68 లక్షల గోనెసంచులను అందుబాటులో ఉంచామన్నారు. రవాణాకు ఉపయోగించే వాహ నాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తహశీల్దార్లు వారి పరిధిలోని మిల్లులనున తనిఖీ చేయడంతో పాటు నిత్యం ధాన్యం కొనుగోలు సెంటర్లను సందర్శించి రైతులకు ఎలాంటి సమస్య తలెత్తినా వెంటనే స్పందించి సమస్యను పరిష్కరిం చాలన్నారు. బంటుమిల్లి మండలంలో ధాన్యం సేకరణ ప్రక్రియ సజావుగా సాగుతుందని తహ శీల్దార్ సత్యనారాయణను కలెక్టర్ అభినందించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో కెడిసిసి బ్యాంకు ఛైర్‌పర్సన్ తన్నీరు నాగేశ్వరరావు, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీధర్, డిఎస్‌వో పార్వతి, డిపివో నాగేశ్వరనాయక్, సర్వే ఎడి గోపాల్‌రాజ్, డిటివో సీతాపతి, డిఎల్‌డివో డి.సుబ్బారావు, అగ్రికల్చర్ ఎడి మణిధర్ తదితరులు కలెక్టర్‌తో పాల్గొన్నారు.

'అన్ని వర్గాలకు పారదర్శకంగా సంక్షేమ ఫలాలు'

విశాలాంధ్ర - ఘంటసాల: అన్ని వర్గాలకు కులం, మతం, పార్టీ బేధం లేకుండా పారదర్శకమైన పాలన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి అందిస్తున్నారని స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు పేర్కొన్నారు. ఘంటసాల మండలం లంకపల్లి గ్రామసచివాలయం పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో 250 గృహాలు సందర్శించి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తక్షణ పరిష్కారానికై వెళ్తున్నామని, దేశంలోఎక్కడ,గతంలో ఎన్నడూ లేని విధంగా జగనన్న పేద అక్క చెల్లెమ్మలకు చేయూత ద్వారా సాధికారత కల్పన, అవినీతికి తావు లేకుండా కులం, మతం, వర్గం, పార్టీలకు అతీతంగా.. పారదర్శకంగా అర్హులైన అందరికీ సంక్షేమ ఫలాలు అందాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంకల్పం అన్నారు. ఆ సంకల్పమే ధ్యేయంగా మేము గడపగడపకి వెళ్లి సంక్షేమ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకొని, వారి సమస్యలను అడిగి మరీ తెలుసుకొని తక్షణమే పరిష్కరించే మార్గంగా ముందుకు వెళ్తున్నమని శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు తెలిపారు. వైస్ ఎంపీపీ మాదెం నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ దున్న విజయలక్ష్మి జడ్పిటిసి తుమ్మల మురళికృష్ణ, మండల కన్వీనర్ వేమూరి వెంకట్రావు, వేమూరి ప్రవీణ్, కో ఆప్షన్ సభ్యులు ఎస్కే మస్తాన్ వలి పిఎసిఎస్ చైర్పర్సన్లు గల్లా గిరీష్, వెంకట కృష్ణారావు, పర్చూర్ రామకృష్ణ, వేమూరి రత్న శేఖర్, తాసిల్దార్ బి రామానాయక్, గృహ నిర్మాణ శాఖ సురేంద్ర, తెలుగు రావు సర్పంచ్ రావూరి ప్రసాద్ బాబు, వైసీపీ మండల కార్యదర్శి దిరిశం పిచేశ్వరరావు, పార్టీ నేతలు పడమటి వీర కుమార్, చిట్టూరి రమేష్, కొండేటి సురేష్, వనతం శ్రీనివాసరావు కొల్లూరి శ్రీనివాసరావు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్స్, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

స్కూల్ గేమ్ ఫెడరేషన్‌కి మొవ్వ విద్యార్థినుల ఎంపిక

క్రీడా విద్యార్థినులతో ఉపాధ్యాయులు

విశాలాంధ్ర- కూచిపూడి : కృష్ణాజిల్లా స్థాయిలో త్వరలో నిర్వహించే స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆటల పోటీలకు మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థినులు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు ఎన్. వెంకట శ్రీధర్ మంగళవారం విలేకరులకు తెలిపారు.ఈ ఎంపికలు గుడివాడలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించారని పేర్కొన్నారు. జిల్లా జట్టులో ప్రాతినిధ్యం వహించే ఈ విద్యార్థినులు అండర్.. 17 విభాగంలో కబడ్డీ టీంకు కీర్తన (10 వతరగతి), అండర్ 14 విభాగంలో కబడ్డీ టీంకు భార్గవి (8 వ తరగతి), అండర్ 17 విభాగంలో ఖో..ఖో కు ఎం మేఘన (10వతరగతి), ఎంపికైనారు. ఈ విద్యార్థులను ప్రధానోపాధ్యాయులతో పాటు మాదివాడ శ్రీనివాస్ పెరుమాళ్ళు, పి ఈ టి వి. వెంకటేశ్వరరావు అభినందించారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం: డీటీఎఫ్

విశాలాంధ్ర-పెదపారుపూడి : ఉద్యమాల ద్వారానే అనేక సమస్యలు పరిష్కారమయ్యాయని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి రావెళ్ల వరుణ్ కుమార్ ఒక ప్రకటనలో అన్నారు. డిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కే. నరహరి, ప్రధాన కార్యదర్శి ఎన్వి. రమణయ్య ఆదేశాల మేరకు మండలంలో ఒక ప్రకటన మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించుకోవడానికి కాళ్లు పట్టుకోమనడం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణకు తగదని ఆయన అన్నారు. ఎంతో రాజకీయ చరిత్ర కలిగి ఉండి, విద్య శాఖకు నేతృత్వం వహిస్తున్న మంత్రి అటువంటి మాటలను మాట్లాడటం మంత్రి విజ్ఞతకే వదిలేస్తున్నామని ఆయన వివరించారు. బ్రిటిష్ వారి కాళ్లు పట్టుకుంటే స్వాతంత్రం వచ్చేదని మంత్రి అనటం విడ్డూరంగా ఉందని, ఆయన వివరిస్తూ 200 సంవత్సరములు ఆ మహా నాయకులు స్వాతంత్రం కొరకు పోరాడిన తర్వాతే వచ్చిందని అన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ఉద్యోగ సంఘాలను కాళ్లు పట్టుకోమని సలహా ఇవ్వడం అత్యంత దారుణమని అన్నారు. సమస్య అనేది ప్రారంభంలోనే గమనించి సంబంధిత మంతిత్వ శాఖల ద్వారా స్పందిస్తే ఉద్యమ నేతలకు ఉద్యమం చేయవలసిన అవసరం కూడా ఉండదని, మంత్రి గ్రహిస్తే సున్నితంగా సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన వివరించారు.

వైసీపీలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు సముచిత స్థానం

- ఘంటసాల మండలం ఎస్సీ నేతలు

విశాలాంధ్ర - ఘంటసాల: రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్థానం కల్పిస్తున్నారని అది చూడలేకే ప్రతిపక్షవాకులు పీల్చడం సరికాదని, ఈ నేపథ్యంలోనే స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుపై లేనిపోని విమర్శలు చేయడం తగదని ఘంటసాల మండలానికి చెందిన వైసీపీ ఎస్సీ నేతలు దిరిశం పిచ్చేశ్వరరావు, కొండేటి సురేష్, రాచూరి ప్రసాద్ బాబు, చిట్టూరి రమేష్ పేర్కొన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలపై స్పందించారు. ఎస్సీ నేతలు మాట్లాడుతూ చల్లపల్లిలో ఉన్న జడ్పీ హైస్కూల్ దగ్గర వెళ్లే దారికి ఫెన్సింగ్ తో వేయడం మూలంగా 104 సేవలు పొందే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే చల్లపల్లి సర్పంచ్ ను ప్రశ్నించారని, అమ్మ అని మాట్లాడుతూ ఒక సారి నువ్వు ఇటు చూడు అన్నారని... నువ్వు అన్న మాటను పెద్దబూతుగా చిత్రీకరించి టిడిపి శవ రాజకీయాలు చేస్తుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేత పడమటి వీరకుమార్ మాట్లాడగా, జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీ కృష్ణ, వేమూరి వెంకట్రావు, వేమూరి ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

జనం అండతో మరోసారి గెలిచేది నేనే

- ఎమ్మెల్యే వంశీ

విశాలాంధ్ర-గన్నవరం : వచ్చే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై భారీ మెజార్టీతో గెలిచి గన్నవరం నియోజకవర్గ చరిత్రను మరోసారి తిరగరాస్తానని ఎమ్మెల్యే వంశీ స్పష్టంచేశారు. మంగళవారం గన్నవరం పట్టణంలోని రాయనగర్ లో ఇంటింటికి మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఆయన ఉత్సాహంగా నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఇప్పటివరకు ప్రభుత్వం నుంచి అందిన సంక్షేమ పథకాల జాబితాను లబ్ధిదారులకు అందించారు. ఇంకెమైన సమస్యలు ఉంటే చెప్పండి అని అడిగి తన పుస్తకంలో రాసుకున్నారు. కొద్ది రోజుల్లో ఈ సమస్యలను పరిష్కరిస్తానని చెప్పారు. వంశీ వస్తుంటే మహిళల నుండి విపరీతమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అనగాని రవి, జడ్పిటిసి ఎలిజిబెత్ రాణి, కో ఆప్షన్ నెంబర్ గౌసాని, గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య నాగేశ్వరరావు, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నె సుందర రావు, ఎంపీడీవో కె. వెంకటేశ్వరరావు , గన్నవరం సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

యథేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు

- జేబులు నింపుకుంటున్న మండల స్థాయి అధికారులు : బచ్చుల

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం లో యదేచ్ఛగా అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను మంగళవారం టిడిపి బృందం శాసనమండలి సభ్యుడు, టిడిపి ఇన్చార్జ్ బచ్చుల అర్జునుడు ఆధ్వర్యంలో పరిశీలించింది. గన్నవరం మండలం లో ముదిరాజు పాలెం, సూరంపల్లి మధ్య పోలవరం కట్ట మట్టిని యదేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారని దీని వెనుక వైసిపి నాయకులు ఉన్నారు అని ఆరోపించారు.గన్నవరం నియోజకవర్గంలో ఎక్కడ మట్టి కనిపిస్తే అక్కడికి దేగల్లా వైసిపి నాయకులు వాలిపోతున్నారని విమర్శించారు.గతంలో టిడిపి బృందం అక్రమ మట్టి తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించి కృష్ణాజిల్లా కలెక్టర్ నివేదిక అంద చేసింది. తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించవలసిందిగా టిడిపి బృందం కలెక్టర్ ను కోరింది.సకాలంలో కలెక్టర్ స్పందించి ఉంటే గన్నవరం నియోజకవర్గంలో అక్రమ మట్టి తవ్వకాలు అడ్డుకట్టపడేది కానీ అధికారులుసరిగ్గాస్పందించకపోవడం వల్లే ఈరోజు గన్నవరం నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ జరుగుతున్నది అని తెలిపారు.గన్నవరం మండలంలో కొండపావులూరు, బల్లిపర్రు మరియు పోలవరం కట్ట ప్రాంతాలలో టిడిపి బృందం అక్రమ మైనింగ్ ప్రాంతాలను పరిశీలించింది. టిడిపి బృందంలో గన్నవరం మండల పార్టీ అధ్యక్షుడు జాస్తి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బోడపాటి రవికుమార్, మండల ఉపాధ్యక్షుడు కంచర్ల ఈశ్వరరావురాష్ట్ర మహిళా కార్యదర్శి మండవ లక్ష్మిజిల్లా ఉపాధ్యక్షుడు దండు సుబ్రహ్మణ్య రాజు,జిల్లా కార్యదర్శి జూపల్లి సురేష్ జిల్లా అంగన్వాడి అధ్యక్షురాలు పొదిలి లలిత నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మేడేపల్లి రమాదేవి, జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడు మండవ అన్వేష్జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నిమ్మకూరు మధుమండల తెలుగు యువత అధ్యక్షుడు చీమలదండు రామకృష్ణ ఉంగుటూరు మండల మహిళారమ్య మండల మహిళా ఉపాధ్యక్షురాలు బుస్సే సరిత,తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

1061 రకం ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలి

- రైతు సంఘం నాయకులు

స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

విశాలాంధ్ర-బంటుమిల్లి : ఎంటీయూ 1061 రకం ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతు సంఘం నాయకులు కోరారు. మంగళవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో ఈ మేరకు రైతు సంఘం నాయకులు అర్జీ ఇచ్చారు. దాదాపు 19 ఏళ్ల నుండి ఈ ప్రాంతంలో ఎంటియు 1061 పథకం ధాన్యాన్ని రైతులు సాగు చేస్తున్నారని కానీ ప్రస్తుతం ప్రభుత్వం సాగు అనంతరం ఈనెల 26వ తేదీన 1061 వరి రకం ధాన్యాన్ని కామన్ గ్రేడ్ గా మార్పు చేయడం జరిగిందన్నారు. దీనివల్ల రైతులు క్వింటాలకు 20 రూపాయలు చొప్పున తీవ్రంగా నష్టపోవడం కాకుండా రైతులు అన్యాయం జరుగుతుందన్నారు. పంట సాగు చేసిన అనంతరం ఇప్పుడు ఏ గ్రేడ్ నుండి కామన్ గ్రేడ్ కు మార్చడం రైతులకు అన్యాయం చేయడమే అన్నారు. అలాగే 2020 ఏప్రిల్ నెలలో కురిసిన వడగళ్ల వానకు బంటుమిల్లి కృత్తివెన్ను మండలాలలో సుమారు 4,524 మంది రైతులకు మూడు కోట్ల 37 లక్షల నష్టపరిహారం విడుదల చేసిన ఇంకా రైతులు అందలేదని అర్జీలో పేర్కొన్నారు. దీనిపై తహసిల్దార్ ఎం సత్యనారాయణ మాట్లాడుతూ 1061 ధాన్యాన్ని ఏ గ్రేడ్ గా కొనుగోలు చేసేందుకు సిబ్బంది కి సూచన చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గౌరీశెట్టి నాగేశ్వరరావు, వంగల రాజు, ఏసుబాబు, సుజ్ఞానం జనార్దన్ రావు, లంకదాసుల అజయ్ ఘోష్ తదితరులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



ప్రమాదంలో మరణించిన రామకోటి

విశాలాంధ్ర-పమిడిముక్కల: మంటాడ-లంకపల్లి రహదారి లో పాపయ్య చెరువు దగ్గర మలుపు వద్ద బైక్ అదుపుతప్పి కరెంటు స్తంభాన్ని ఢీ కొట్టడంతో కింద పడి వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం బొడ్డువానిగూడెంకి చెందిన కుంపటి రామ కోటి (33) విజయవాడ నుంచి స్వగ్రామం బొడ్డువానిగూడెం వస్తుండగా పాపయ్య చెరువు వద్ద మలుపు లో బైక్ అదుపుతప్పి కరంటు స్తంభాన్ని ఢీ కోనడంతో రామ కోటి కింద పడటంతో అక్కడే మృతి చెందాడని ఎస్.ఐ.సత్యనారాయణ తెలిపారు.మృతుని భార్య ఏడు నెలల గర్భవతి ని అతను వెల్డింగ్ పని చెబుతున్నాడని స్థానికులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు.

టీడీపీ రాష్ట్ర బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శిగా గురుమూర్తి

విశాలాంధ్ర, మచిలీపట్నం టౌన్ : రాష్ట్ర తెలుగుదేశం పార్టీ బి సి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గా కృష్ణాజిల్లా, తోట్లవల్లూరు మండలం, తోట్లవల్లూరు గ్రామానికి చెందిన వీరంకి వెంకట గురుమూర్తి నియమితులయ్యారు. విద్యార్థి నాయకునిగా ఉయ్యూరు ఏ జి అండ్ ఎస్ జి కళాశాలలో పని చేసిన ఆయన బి కామ్ డిగ్రీతో పాటు జె డి సి విద్యను పూర్తి చేసారు. అనంతరం స్వగ్రామంలో 1988. లో చైతన్య యువజన సంఘం అనే స్వచ్ఛంద సంస్థను యువకులతో స్థాపించి గ్రామంలో అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించారు. మహిళలు స్వయం సమృద్ధికి, యువత ప్రతిభ వంతులు అయ్యే కార్యక్రమాలు చేపట్టారు. వృద్ధులు, వికలాంగులు, పేదలకు అనేక సేవకార్యక్రమాలు చేసి జిల్లాకలెక్టర్ నుంచి 1995,1996 లో వరుసగా బెస్ట్ సోషల్ వర్కర్, బెస్ట్ ఆర్గనైజషన్ అవార్డ్స్ అందుకున్నారు. తనపై నమ్మకంతో కీలక పదవి అప్పగించిన నారా చంద్రబాబు నాయుడు అచ్చం నాయుడు, నారా లోకేష్,కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణ రావు,వర్ల కుమార్ రాజా, ముఖ్య నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో బి సి లను చైతన్యం చేసి టీడీపీ విజయానికి శక్తి వంచన లేకుండా పని చేస్తానని గురుమూర్తి చెప్పారు. ఈ నియామకాన్ని పురస్కరించుకొని రాష్ట్ర బీసీ సెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ బల్లయ్య మచిలీపట్నంలో గురుమూర్తిని అభినందించిన వారిలో ఉన్నారు.

నాటు సారా తయారీ, వినియోగం రుజువైతే గ్రామ బహిష్కరణే

కూచిపూడిలో అవగాహన కల్పిస్తున్న ఎక్సైజ్ శాఖ

విశాలాంధ్ర- కూచిపూడి : గ్రామాలలో నాటు సారా తయారు చేస్తూ పట్టుబడిన తరువాత రుజువైతే వారికి పిడి ఆక్ట్ కింద కేసు నమోదు చేసి గ్రామ బహిష్కరణ కొనసాగిస్తామని మొవ్వ స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్ ఎస్ఐ .జి. వెంకటలక్ష్మి హెచ్చరించారు ఆమె తన సిబ్బందితో కలసి జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకుమంగళవారం అయ్యంకి, కూచిపూడి గ్రామాలలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయా గ్రామాలలో జనాలను సమీకరించి నాటుసారా తాగవద్దని హితవు పలికారు. అదేవిధంగా మత్తు కలిగించే పదార్థాలను, మందులను సేవించరాదని పేర్కొంటూ దీనివల్ల పలు అనర్థాలు కలుగుతాయని వివరించారు. వీటిని సేవించడం మూలంగా అటు ఆర్థికంగా ఇటు ఆరోగ్యపరంగా ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ కుటుంబ సభ్యులను ఇబ్బందులఊబిలోకి నెట్ట వద్దని హితబోధచేశారు. గ్రామాలలోనాటు సారా తయారీకాని, మాదకద్రవ్యాల అమ్మకాలు కాని జరిపే సమాచారాన్ని టోల్ ఫ్రీ నెంబర్ 14500కుకాని, సెల్ నెంబర్ 9440902446కు కాని తెలియపరచాలని, ఈ విధంగా తెలిపిన సమాచారాన్ని గోప్యంగా ఉంచుతామని ఈ విషయంలో ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు, ఈమెతోపాటు ఆ స్టేషన్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై కలెక్టర్ ఆరా

వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మండల స్థాయి అధికారులు

విశాలాంధ్ర-కూచిపూడి : మండలాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం విషయంలో, కొనసాగుతున్న భూ రీసర్వే కార్యక్రమాలపై కృష్ణా జిల్లా కలెక్టర్ పి .రంజిత్ భాషా మండల స్థాయి అధికారుల నుంచి ఆరా తీశారు. ఆయన కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ గా తాజాగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ అపరాజిత సింగ్.తో కలసి మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లాలోని రెవెన్యూ అధికారుల ద్వారా పై అంశాలకు సంబంధించిన వివరాలను సేకరించారు. మొవ్వ మండలంలో పది రోజుల క్రితం ప్రారంభమైన ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా 16,109 క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్టు తహసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ వి.సీ. ద్వారా వివరాలు వివరించారు, మండలంలో తొలిగా పది రోజుల క్రితం భట్ల పెనుమర్రు, పెదసనగల్లు, అయ్యంకి రైతు భరోసా కేంద్రాలలో ప్రారంభించగా వారం రోజుల తర్వాత మరొక ఏడు సచివాలయాలలో కొనుగోలు ప్రారంభించినట్లు వివరించారు. మిగిలిన ఆరు సచివాలయాలలో కోతల ప్రారంభం కాలేదని వివరాలను వి.సీ ద్వారా వివరించారు. అలాగే పూరి సర్వే బార్లపూడి గ్రామంలో కొనసాగుతోందని పేర్కొంటూ దీనికి సంబంధించిన వివరాలు కూడా తెలియపరిచారు. మొవ్వ మండల తాసిల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో ఎంపీడీవో జి సుధా ప్రవీణ్, పమిడిముక్కల మండల తహసిల్దార్ డెక్కా రాజ్యలక్ష్మి కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆ మండలానికి సంబంధించిన వివరాలను ఆమె అధికారులకు వివరించారు.

తెలుగు జాతిలో వెలుగు నింపిన ఎన్టీఆర్

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: తెలుగు జాతిలో వెలుగు నింపిన మహానీయుడిగా దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు చరిత్రలో నిలిచి పోయారని కృష్ణా జిల్లాపరిషత్ మాజీ ఉపాధ్యక్షురాలు శాయన పుష్పావతి అన్నారు. ఎన్.టి.ఆర్.శతజయంతి ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఆమె మాట్లాడుతూ తెలుగు వారి ఖ్యాతిని విశ్వవ్యాపితం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని చెప్పారు. జాతీయ రాజకీయాలను తెలుగుదేశం వంటి ప్రాంతీయ పార్టీని ప్రభావితం చేసిందనీ అందుకు అన్న ఎన్.టి.ఆర్. నాయకత్వం వహించటం యావత్ తెలుగు జాతికే గర్వకారణమని శాయన వ్యాఖ్యానించారు. ఎన్.టి.ఆర్ ఘనతను కీర్తించిన వారిలో మండల టి.డి.పి నాయకులు అడుసుమిల్లి రామమోహనరావు (చిట్టిబాబు) స్థానిక సహకార సంఘం మాజీ అధ్యక్షులు పొట్లూరి రవికుమార్, వల్లభనేని వెంకట సుబ్బారావు, పురిటిపాడు సర్పంచ్ కాగిత నరేంద్ర, అట్లూరి రామచంద్ర ప్రసాద్ తదితరులు ఉన్నారు.

గ్రంథాలయ పాఠకులను ప్రోత్సహించాలి

విద్యార్థులతో రాజులపాటి ప్రసాద్

విశాలాంధ్ర- అవనిగడ్డ : విద్యార్థిని విద్యార్థులు గ్రంథాలయాలకు వచ్చి పఠనాసక్తిని పెంపొందించే లా ప్రతి ఒక్కరు సహకరించాలని బ్యాంకు ఉద్యోగి రాజులపాటి ప్రసాద్ కోరారు. మంగళవారం స్థానిక ప్రథ మ శ్రేణి శాఖ గ్రంథాలయంలో చదువు పట్ల ఆసక్తి ఉండి గ్రంథాల యంలో డిపాజిట్ కట్టలేని 15 మంది విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయ డిపాజిట్లు కట్టి వారిని ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి జి ప్రభుదాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

కొండలమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

విశాలాంధ్ర-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న కొండలమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద హుండీ లెక్కింపు జరుపగా 24 లక్షల 79 వేల 831 రూపాయలు వచ్చినట్లు కార్యనిర్వహణాధికారి కాసూరి సురేష్‌బాబు మంగళవారం చెప్పారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

ఎస్ఆర్ఆర్‌లో తొలి పట్టా బహూకరణ దినోత్సవం

విశాలాంధ్ర- విజయవాడ : ఎస్ఆర్ఆర్ అండ్ సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొలి గ్రాడ్యు యేషన్ డే(పట్టా బహూకరణ దినోత్సవం) మంగళ వారం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగినది. కృష్ణా విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ కేబీ.చంద్రశేఖర్, కళాశాల ఉన్నత విద్యా శాఖ కమీషనర్ డాక్టర్ పోల భాస్కరు. రీజనల్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సి.కృష్ణ , ఏజీవో డాక్టర్ తులసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ కె.భాగ్యలక్ష్మి అధ్యక్షత వహించారు. సందర్భంగా కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ కె.బి.చంద్రశేఖర్ విద్యార్థులు అభివృద్ధి లోకి రావాలని ఆకాంక్షించారు. చదువుతో పాటు నైపుణ్యాలను కూడా మెరుగుపరుచుకోవాలని సూచించారు. 693 మంది పి.జి., డిగ్రీ విద్యార్థులకు పట్టాలు అందచేశారు. డాక్టర్ పోలా భాస్కరు మాట్లాడుతూ విద్యార్థులు సమాజానికి వేళ్ళు లాంటివారని విద్యార్థుల చైతన్యం సమాజం అభివృద్ధికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.భాగ్యలక్ష్మి కళాశాల విద్యా విషయ అభివృద్ధి, ప్రభుత్వ విద్యా పథకాలు, నూతన విద్యా విధానంతో వచ్చిన మార్పులు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి యూజీసీ నామినీ డాకటర్ గుణశేఖరు, పూర్వ విద్యార్థులు ఆజామ్, జానయ్య, యుగంధర్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల పరీక్ష నియంత్రణ సమన్వయకర్త డాక్టర్ కె. సుధాకర్ ఆధ్వర్యంలో అధ్యాపకులు అందరి సహకారంతో ఘనంగా నిర్వహించారు.

మల్లెంపాడులో 'గడపగడపకు మన ప్రభుత్వం'

విశాలాంధ్ర- గంపలగూడెం : ప్రజా సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యమని తిరువూరు నియోజకవర్గం శాసనసభ్యులు కొక్కిలిగడ్డ రక్షణ నిధి అన్నారు. మంగళవారం నాడు దుందిరాలపాడు గ్రామపంచాయతీ పరిధిలోని మల్లెంపాడు మిట్ట గూడెం గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శాసనసభ్యులు రక్షణ నిధి పాల్గొన్నారు. జగన్ ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల అందుతున్నా యని, ఇక ముందు కూడా అందుతాయని ఎమ్మెల్యే అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న వైసీపీ కార్యకర్తలకు, గ్రామ ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జి శ్రీలక్ష్మి, జడ్పిటిసి సభ్యులు కోట శ్యాముల్, ఎంపీడీవో ఎర్రమల పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు .

త్వరలో నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెబుతారు

- మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య

విశాలాంధ్ర- నందిగామ: నందిగామ పట్టణం కాకాని నగర్ నందు మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి తంగిరాల సౌమ్య తన కార్యాలయంలో మంగళవారం నందిగామ నియోజకవర్గంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ చేసిన అవినీతిపై తెలుగుదేశం పార్టీ వైఖరిని తెలియపరుస్తూ తెలుగుదేశం పార్టీ పట్టణ తెదేపా కౌన్సిలర్లు మరియు తెదేపా నేతలతో కలిసి కరపత్రాన్ని మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య విడుదల చేశారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ఎన్నికల ముందు సుబాబుల్ టన్నుకు 5000 ఇప్పిస్తామని నమ్మ బలికి,ఎన్నికలు అయ్యాక సుబాబుల్ రైతులకు ధర రాకుండా దోచుకునే వారికి మీరు అందిస్తున్న సహకారమేనా మీ అభివృద్ధి అని ప్రశ్నించారు. నందిగామ ప్రాంతంలో త్రాగునీరు ,సాగునీరు ఇచ్చి, ఈ ప్రాంత అభివృద్ధిలో చెరగని ముద్రవేసిన దేవినేని వెంకటరమణ పెట్టిన రైతు బజారుకు రమణ పేరు తొలగించడమా మీరు చేసిన అభివృద్ధి అని ప్రశ్నించారు.మీ కథ క్లైమాక్స్ కి వచ్చిందని ,నందిగామ నియోజకవర్గంలో మీ బొమ్మ రివర్స్ అవుతుందని, త్వరలోనే నవ నందిగామ నిర్మాతలనీ చెప్పుకునే మీకు దిమ్మతిరిగేలా నియోజకవర్గ ప్రజానీకం బుద్ధి చెబుతారని ఆమె అన్నారు.

రామ్‌దేవ్ బాబాను అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ఆడవాళ్లు ఎలాంటి దుస్తులు ధరించినా, అసలు దుస్తులు లేకపోయినా అందంగా ఉంటారు అంటూ సభ్య సమాజం సిగ్గుపడేలా నిస్సిగ్గుగా వ్యాఖ్యలు చేసినా రామ్‌దేవ్ బాబాను అరెస్టు చేయాలని ఎంసీపీఐ(యూ) ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి షేక్.ఖాదర్ బాషా డిమాండ్ చేశారు. మంగళవారం విజయవాడ పంజాసెంటర్‌లో ఎంసీపీఐ(యూ) అర్బన్ కమిటీ ఆధ్వర్యంలో రామ్‌దేవ్ బాబా చిత్రపటానికి చెప్పుల దండవేసి నిరసన చేశారు.మహిళాలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన యోగా గురువు రామ్‌దేవ్ బాబా పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. దీని పై దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు ఆందోళనలు చేస్తే కానీ బాబా రాం దేవ్ క్షమాపణ చెప్పారని, సభ్య సమాజం సిగ్గుపడేలా ఇలాంటి వ్యాఖ్యలు చేసిన రాం దేవ్ బాబాను తక్షణమే అరెస్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమం లో పశ్చిమ, సెంట్రల్ నాయకులు అజాజ్, సుభాని, మైల వరం నియోజకవర్గం నాయకులు కొల్ల శ్రీను, అజీజ్, అజ్జు, చిలక మస్తాన్, జోన్స్, వాహెద్, ఎండీ మఖ్బుల్ , ఎండీ ఇమ్రాన్ పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులందరికీ న్యాయం చేయాలి

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్
- అగ్రిగోల్డ్ బాధితుల దీక్ష విరమణ

విశాలాంధ్ర-విజయవాడ : అగ్రిగోల్డ్ బాధితులందరికీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ అన్నారు. అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడ దాసరి భవన్ వద్ద చేపట్టిన అగ్రిగోల్డ్ బాధితుల 30 గంటల ధర్మాగ్రహనిరాహార దీక్షలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమై మంగళ వారం సాయంత్రం 4గంటలకు విరమణ జరిగింది. బీ.వీ. చంద్ర శేఖర్ రావు, ఏ.వీ. రాంబాబు, చక్కా జగన్మోహన్ దీక్షా పరులకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేవీవీ ప్రసాద్ నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. అనంతరం ఆయన మట్లాడుతూ స్వాధీనం చేసుకున్న అగ్రిగోల్డ్ సంస్థ యొక్క వేలకోట్ల ఆస్తులను ప్రభుత్వమే కొనుగోలు చేసి బాధితులందరికీ పూర్తి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జగన్మోహన్ రెడ్డి అధికారం లోకి రాక ముందు అగ్రి గోల్డ్ బాధితులకు ఇచ్చిన మాటను నిలబెట్టు కోవాలన్నారు. సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఐ మహిళ నాయకులు దుర్గాంబ, భారతి, ఏఐవైఎఫ్ గోవిందరాజులుకు అసోసియేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి బి.వి.చంద్రశేఖర్ ధన్యవాదాలు తెలిపారు.

జీవో 21ని రద్దు చేయాలి

- ఆటోరంగాన్ని పరిశ్రమగా గుర్తించాలి
- ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి
- ఆటోవర్కర్స్ యూనియన్ విజయవాడ నగర గౌరవాధ్యక్షుడు దోనేపూడి శంకర్ డిమాండ్

విశాలాంధ్ర-విజయవాడ : ఆటో కార్మికులకు గుదిబండగా మారిన జీవో 21ని రద్దు చేయాలని ఏఐటీయూసీ అనుబంధ ఆటోవర్కర్స్ యూనియన్ విజయవాడ నగర గౌరవాధ్యక్షులు దోనేపూడి శంకర్ డిమాండ్ చేశారు. ఆటోకార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆటోవర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో యూనియన్ నగర కార్యదర్శి గూడెల జనార్ధన్ అధ్యక్షతన విజయవాడ లెనిన్ సెంటర్ వద్ద మంగళవారం ధర్నా జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించిన దోనేపూడి శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం చాలా కాలంగా ఈ-చలానాల పేరుతో ఆటోకార్మికులను వీరబాదుడు బాదుతుందని విమర్శించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఆటో కార్మికులు గళమెత్తారని చెప్పారు. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు పెరిగాయని, దాంతో పాటు గ్రీన్‌ట్యాక్స్ పేరుతో ప్రభుత్వం భారాలు మోపుతుందని మండిపడ్డారు. లైఫ్ ట్యాక్స్ పోయి గ్రీన్ ట్యాక్స్ వచ్చిందన్నారు. వైసీపీ ప్రభుత్వం తన ఖజానాని నింపుకోవటానికి ఆటోకార్మికులే దొరికారా?అని ప్రశ్నించారు. కార్మికులు పని ముగింపుకుని ఇంటికి వెళ్లేలోపే చలానాలు చెల్లించాలని రసీదులు వస్తున్న దారుణమైన తపరిస్థితి నెలకొందన్నారు. దీంతో లోన్లు తీసుకున్న వారు, ఫ్లాట్ ఇంట్రెస్ట్ కట్టేవారు, బయట రుణాలు తీసుకున్న వారు అనేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితుల్ని ఆంధ్రప్రదేశ్ ఆటోవర్కర్స్ యూనియన్ నిరసిస్తుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల ముందు ఆటోకార్మికులకు అనేక హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఇచ్చేది గోరంత, తీసుకునేది కొండంత అని విమర్శించారు. రాష్ట్రంలో సరైన రోడ్లు లేవన్నారు.

పోలవరం ప్రాజెక్టు పూర్తైయినా నగరంలో కేటీ రోడ్డు, తమ్మిన పోతరాజు రోడ్ల నిర్మాణాలు పూర్తి కావని ఎద్దేవ చేశారు. ఆర్టీసీ, బ్యాంకు రంగాలను పరిశ్రమగా గుర్తించి వారి ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణించారని ఆదే తరహాలో ఆటో రంగాన్ని ఒక పరిశ్రమగా గుర్తించాలని కోరారు. పదవ తరగతి నుంచి పీజీ వరకు చదివిన యువత ఆటో రంగాన్ని ఉపాధిగా ఎంచుకున్నారని తెలిపారు. ఆటోకార్మికుల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తద్వారా కార్మికుల ఈఎస్ఐ, పీఎఫ్, జీఎఫ్, బీమా వంటి ప్రయోజనాలు చేకూరుతాయని వివరించారు. త్వరలో ఆటోకార్మికుల సమస్యలు పరిష్కారం కోరుతూ విజయవాడ నగరంలో రౌండ్‌టేబుల్ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఆ సమావేశంలో అన్ని కార్మిక, ప్రజా సంఘాలు పాల్గొనాలని అభ్యర్థించారు. ఏఐటీయూసీ విజయవాడ నగర ప్రధాన కార్యదర్శి మూలి సాంబశివరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామాల నుంచి నగరాల వరకు విద్యాధికులైన యువత ఆటో రంగాన్ని జీవనోపాధిగా మలుచుకుందన్నారు. ఆటోరంగ విస్తరణలో చదువుకున్న యువత భాగస్వాములైయ్యారని తెలిపారు. పెట్రోల్, డీజిల్, సీఎన్‌జీ ధరలు పెరగటంతో వారి జీవన ప్రమాణాలు మృగ్యం అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు తెలియకుండానే చలానాలు రాయటం దారుణం అన్నారు. వైసీపీ ప్రభుత్వం ఆటోకార్మికుల సంక్షేమం అంటూ కొంతమందికి అరకొరగా డబ్బులిస్తూ జీవో 21 ద్వారా పరోక్షంగా దోచుకునే కుట్ర చేసిందని ఆరోపించారు. ఈ రంగంలోని కార్మికులు కొంత కాలం తరువాత ఆటో నడపలేరని వయసు పైబడిన వారికి పెన్షన్ సదుపాయం కల్పించాలని కోరారు. ఆటోకార్మికుల సమస్యల పరిష్కారం అయ్యే వరకు ఏఐటీయూసీ పోరాటం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేఆర్.ఆంజనేయులు, నగర నాయకులు కొట్టు రమణరావు, కేవీ భాస్కరరావు, సంగుల పేరయ్య, ఆటోవర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు ఎర్రా రాములు, సహాయ కార్యదర్శి పి.సుబ్రహ్మణ్యం, ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.అంగచ్చి, ఆఫీస్ బేరర్స్ ఎ.శ్రీనివాస్, చారి, రాజ్‌కుమార్, తరుణ్ శ్రీను, ఎస్కే మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

'నాడు-నేడు'పై అధికారులు దృష్టి సారించాలి

విశాలాంధ్ర, మచిలీపట్నం: నాడు-నేడు రెండవ దశలో స్థల సమస్య, ఇసుక కొరతకు సంబంధించిన సమస్యలు కొందరు మండల విద్యాశాఖాధికారులు ఇప్పటికి చెప్పడం తగదని జిల్లా కలెక్టర్ పి.రంజిత్‌బాషా అసహనం వ్యక్తం చేశారు. పెండింగ్ పనులపై వెంటనే దృష్టి కేంద్రీకరించి ఆయా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం అన్ని మండలాల ఎంపిడివోలు, ఎంఈవోలతో కలెక్టర్ టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఏదైనా మండలంలో స్థల సమస్యలు ఉంటే జాయింట్ కలెక్టర్ లేదా ఆర్డీవో దృష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. పాఠశాల ఎక్కడ నిర్మించాలనేది జిల్లా విద్యాశాఖాధికారి తాహెరా సుల్తానా నిర్ణయిస్తారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోను పనులు పెండింగ్‌లో ఉంచరాదన్నారు. రెండవ దశలో నాడు-నేడుకు ప్రభుత్వం ఎంతో ప్రోత్సహిస్తుంటే ఇప్పటి వరకు చాలా పాఠశాలల్లో ఆశించిన స్థాయిలో పనులు ముందుకు సాగడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏంఈవోలు శ్రద్ధ వహించి పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో 400కు పైగా పాఠశాలలు ఉంటే అక్కడ జరుగుతున్న పనులపై పూర్తి అవగాహన విద్యాశాఖాధికారులు పెంపొందించుకోవాలన్నారు. ఎపిసి క్షేత్రస్థాయికి వెళ్ళి నాడు-నేడు రెండవ దశ పనులు ఏ విధంగా జరుగుతున్నాయో పరిశీలించాలన్నారు. పాఠశాల ప్రాంగణం మెరక చేయాలనుకుంటే తహశీల్దార్, ఎంపిడివోలతో సంప్రదించాలన్నారు. గతంలో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించిన తరువాత కొద్దిరోజులు పురోగతి చూపించి మరల చేయడం మానేశారన్నారు. పెనమలూరు, నందివాడ, మొవ్వ, మోపిదేవి, పమిడిముక్కల, పామర్రు మండలాల ఎంఈవోలు బుధవారం ఎపిసి వద్దకు వచ్చి తమ సమస్యలు చెప్పాలని ఆదేశాలు జారీ చేశారు.

ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్‌గా మాచర్ల ఆనంద్ సాగర్

ఆనంద్ సాగర్‌కు నియమాకపత్రం అందజేస్తున్న నరసింహులు

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీ నగర్) : ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ గా మాచర్ల ఆనంద్ సాగర్‌ను నియమించినట్లు ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ వైస్ చైర్మన్ మార్నే బాల నరసింహులు తెలిపారు.మంగళవారం గాంధీనగర్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆనంద్ సాగర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్‌గా తనను నియమించిన స్టేట్ వైస్ చైర్మన్ మార్నే బాల నరసింహులుకు ధన్యవాదాలు తెలిపారు.తనకు లభించిన పదవితో ఎన్టీఆర్ జిల్లా ప్రజల మానవ హక్కుల పరిరక్షణకై ప్రతినిత్యం కృషి చేస్తానన్నారు. ప్రజల మానవహక్కుల సాధనకై నిరంతరం పని చేసి వారి మన్ననలను పొందుతానన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ రంగనాథ్, రాజేష్, భరత్, భారతి, చంద్రగిరి చంద్రశేఖర్ నాయుడు, మాచర్ల ఆనంద్ సాగర్ కి ధన్యవాదాలు తెలిపారు.

ఘనంగా తిరుపతమ్మకు బోనాలు చెల్లించిన ఆటోయూనియన్

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లో వేంచేసి వున్న తిరుపతమ్మ అమ్మ వారికి గ్రామం లోని ఆటో యూనియన్ వారి ఆధ్వర్యంలో మంగళవారం డప్పు వాయిద్యాలతో చిందులేస్తూ ఆలయం చుట్టూ ఆటోలతో తిరుగుతూ ఘనం గా బోనాలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు.

టిడ్కో లబ్ధిదారులకు వెంటనే ఇళ్లు కేటాయించాలి

- 5న లబ్ధిదారులతో మున్సిపల్ కమిషనర్‌కు మెమొరాండం : సీపీఐ
- లబ్ధిదారులు భాగస్వాములు కావాలని విజ్ఞప్తి

విశాలాంధ్ర-విజయవాడ : టిడ్కో పథకం ద్వారా నిర్మించిన గృహాలను లబ్ధిదారులకు స్వాధీనపర్చాలని సీపీఐ విజయవాడ నగర కార్యదర్శి జి.కోటేశ్వర రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హనుమాన్ పేటలోని దాసరి భవన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సీపీఐ నగర సహాయ కార్యదర్శి నక్కా వీరభద్రరావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ పేదవాడి సొంత ఇంటి కల సాకారం చేయాలనే తలంపుతో గత ప్రభుత్వం విజయవాడ నగర శివారు ప్రాంతాలైన జక్కంపూడి, వేమవరం, షాబాద్లలో పక్కాగృహాల నిర్మాణం చేపట్టిందని తెలిపారు. ఇందు నిమిత్తం 11వేల మందితో రూ. 25వేల నుండి రూ. లక్ష వరకు డిపాజిట్లు కట్టించుకొని నగరంలో 6,576 ఇళ్ళను 90శాతం వరకు నిర్మించటం జరిగిందన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన వైసీపి ప్రభుత్వం రివర్స్ టెండరింగ్ పేరుతో సదరు ఇళ్ళ నిర్మాణాన్ని అర్ధాంతరంగా నిలిపివేసిందన్నారు. దీంతో డిపాజిట్లు కట్టిన లబ్ధిదారులు తమకు ఇళ్ళు వస్తాయో, రావో అన్న డోలాయమాన స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. లబ్ధిదారులు డిపాజిట్లు కట్టి మూడేళ్ళ నుండి చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక అవస్థలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు నిర్మాణ పనులు పూర్తిచేసుకున్న బిల్డింగులు నిరుపయోగంగా ఉండటంతో శిధిలావస్థకు చేరుకున్నాయని, అప్పుడు వేసిన డ్రైనేజి వ్యవస్థ పూడుకుపోవటం, సదరు బిల్డింగులు ఖాళీలుగా వుండటం వలన అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయని తెలిపారు. తాము అధికారంలోకి వస్తే టిడ్కో ఇళ్ళను నిర్మాణం పూర్తి చేసి వెంటనే లబ్ధిదారులకు ఉచితంగా ఇస్తామని కట్టిన డిపాజిట్లు వెనక్కి ఇస్తామని, బ్యాంకులకు కట్టవలసిన సోమ్మును ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చిన జగన్మోహన్రెడ్డి అధికారంలోకి వచ్చి మూడున్నర సంవత్సరాలు అవుతున్నప్పటికీ టిడ్కో లబ్ధిదారులకు ఇళ్ళు కేటాయించక పోవడం శోచనీయం. టిడ్కో ఇళ్ల లబ్ధిదారులకు ఎందుకు కేటాయించటం లేదని ప్రశ్నించారు. గత టీడీపీ ప్రభుత్వమైనా, ప్రస్తుత వైసీపీ ప్రభుత్వమైనా వారి సొంత డబ్బులతో కట్టిన ఇళ్లు కాదని అవి ప్రజాధనంతో నిర్మించారని వివరించారు. ఇళ్లు లబ్ధిదారులకు ఇవ్వకుండా తాత్సారం చేయటం సరికాదన్నారు. విజయవాడ నగరంలో పేదలకోసం నిర్మించిన టిడ్కో ఇళ్ళ వద్ద విద్యుత్, తాగునీరు, డ్రైనేజీలు, రోడ్లు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి, పలు దఫాలుగా వాయిదా వేస్తూ వస్తున్న ప్రభుత్వ ఉదాశీనత విడనాడి టిడ్కో ఇళ్ళను తుది మెరుగులు దిద్ది డిఇపిజిట్లు చెల్లించిన లబ్ధిదారులలందరికి ఇళ్ళు సత్వరమే కేటాయించాలని సీపీఐ నగర సమితి తరుపున డిమాండ్ చేశారు. టిడ్కో ఇళ్ళు మంజూరు చేయాలని కోరుతూ డిసెంబర్ 5వ తేదీన విజయవాడ నగరపాలక సంస్థ కమీషనర్‌కు మెమోరాండం అందచేసేందుకు నగరంలో ఉన్న లబ్ధిదారులందరూ పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

వైద్యసేవలను మెరుగుపరిచేందుకు చర్యలు

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: రాష్ట్రవ్యాప్తంగా వైద్య సేవలను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామని వైద్యారోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి టి.కృష్ణబాబు అన్నారు. విస్సన్నపేట ఆరోగ్యకేంద్రాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలు, ఇంకా ఏ సేవలు అవసరమనే విషయాలపై సూపరింటెండెంట్ డా.రమేష్‌తో చర్చించారు. నాడు-నేడు పథకంలో భాగంగా రూ.5కోట్లతో నిర్మిస్తున్న నూతన భవనాలను పరిశీలించి, ఈ భవనాల్లో ఏర్పాటు చేయనున్న సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

-ఎమ్మెల్యే జగన్మోహనరావు

విశాలాంధ్ర-చందర్లపాడు : చందర్లపాడు మండలంలో అభివృద్ధి పనులను వేగంతం చేయాలని నందిగామ శాసన సభ్యులు ఎం.జగన్‌మోహ్మన్‌రావు అన్నారు. మండలపరిషత్ సర్వసభ్య సమావేశం చందర్లపాడు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగింది. ఎంపీపీ వేల్పుల ఏసమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ మండలంలోని సమస్యలను పరిష్కరించటంలో శ్రద్ధ వహించాలన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను వీలైనంత త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న నవరత్నాలు సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాలన్నారు. విద్యుత్ శాఖలో కొత్త వచ్చిన జూనియర్ లైన్‌మెన్లు ఏఈకి సానుకూలంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎండీఓ కె.జ్యోతి, తహసీల్దార్ సుశీల, జడ్పీటీసీ ముక్కపాటి నరసింహారావు, వైసీపీ మండల కన్వీనర్ కందుల నాగేశ్వరరావు, పంచాయితీ విస్తరణ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖ ఏఓ రమేష్, పంచాయితీ ఏఈ రమేష్, గ్రామ సర్పంచ్ కస్తాల పున్నమ్మ, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

SUMMONS
IN THE COURT OF THE PRINCIPAL JUNIOR CIVIL JUDGE AT JAGGAIAHPETA
O.S. No. 3 of 2020.

Between:-
Andhra Bank, Jaggayyapet, represented by its Chief Manager. - Plaintiff.
And
K. Swetha Parimala & 2 others. - Defendants.

To.
1. Koyya Swetha Parimala D/o. Madhusudana Reddy, Hindu, aged about 28 years, R/o Jaggayyapet Town & Mandal, Krishna District.
2. Koyya Madhusudana Reddy S/o. Malla Reddy, Hindu, aged about 50 years, Inspector of Police, R/o Jaggayyapet Town & Mandal, Krishna District
3. Dasari Venkata Ramanamma W/o. Madhusudana Reddy, Hindu, Age 56 years, Employee, R/o Jaggayyapet Town & Mandal, Krishna District.

Whereas the plaintiff has instituted a suit against you, the plaint mentioned relief vide plaint copy attached herewith, you are here by summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by some other person able to answer all such questions on the 6th day of -December-2022 at 10-30 O'clock in the forenoon to answer the claim and you are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense.

Take noticed that, in default of your appearance on the day beforementioned, the suit will be heard and determined in your absence.

//by order of the Hon'ble Court//
B. Venkata Ramaiah.
Advocate.
Jaggaiahpet. N.T.R. District.

ది సౌత్ ఇండియన్ బ్యాంక్ లిమిటెడ్
SOUTH INDIAN Bank

[illegible]

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE CUM APPELLANT AUTHORITY, AT VIJAYAWADA
I.A.No.51/2021 in R.C.C.M.A. No.20/2020

Between:
Vibudi Naga sarala Devi and Others - Petitioners/Appellants
And
Pamidimarri Venkata Sambasiva Rao - Respondent

To
Tanuku Pravalika, (2nd Proposed Party)
W/o. sri Harsha, D/o. Late Srinivas, H/o. Flat No.12, 3rd Floor, Swarna Residency, Opp. Rama Talkies, Gandhi nagar, Vijayawada 520003.

Please take notice that the above petition is filed to add you as a 2nd Proposed party in the above RCCMA No.1/2020 in view of death of your father Vibudi Srinivas. The Hon'ble Court ordered notice to you and posted the case to 01-12-2022 for your appearance. So you are here by requested to appear before the above Hon'ble Court on 01-12-2022 at 10-30 A.M. in person or through your Advocate, failing which the matter will be decided in your absence.

(By Order of the Hon'ble Court)
T.Anjaneyulu, Advocate, Gandhinagar, Vijayawada-3.
Date of Adjournment: 01-12-2022.

మహారాజశ్రీ 1st Addl Senior Civil Judge : Vijayawada
I.A.No.188/2021 in O.S.No.1528/2012

Between:
Kalluri Vasudeva Rao - Petitioners
And
B. Sridhar & 14 Others - Respondents

To,
Respondent No : 15
Pingala @ Burugula Gnana Prasunambha W/o. Late B. Poorna Chandra Rao Indian, aged 65 Years, D.No: 23-6-44 Srinivasa Nilayam, Baburaomeda Satyanarayana Street, Rayanarayanapuram, Vijayawada

పై నెంబరు దావాలో పై పిటీషనర్ పిటిషన్ వేసిన U/o.1 R10 పిటిషన్‌లో రెస్పాండెంట్ నెం. 15కి నోటీసు నిమిత్తం ది. 8-12-2022లో తేదిన వాయిదా వేసినారు. గాన సదరు తేదిన ఉదయం 10.30గం॥లకు మీరు స్వయంగా గాని మీ తరుపున ప్లీడరు గారు ద్వారా గాని హాజరై తగిన ఆక్షేపణలు తెలుపుకొనని యెడల మీ వ తరొక్క మందు విర్ణాయించగలరని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

K.S. SANJEEV,
Advocate
Vijayawada

KBN COLLEGE : PG Centre
(Sponsored by S.K.P.V.V. Hindu High Schools Committee)
UGC - College with Potential for Excellence (CPE)
NAAC 'A' Grade ◊ ISO 9001-2008 ◊ NIRF 82nd RANK (2017)
KOTHAPETA, VIJAYAWADA - 520 001. Ph : 98857 66676
E-mail: info@kbncollege.ac.in Website: www.kbncollege.ac.in

MBA & MCA UNDER CATEGORY – B
Management Quota ADMISSIONS : 2022-23
STATUS : NON – MINORITY

Applications can be obtained from the college or downloaded from website **www.kbncollege.ac.in** on or **before 30-11-2022**
The last date for submission of filled in applications is **30-11-2022**

INTAKE	MBA	MQ 30%	MCA	MQ 30%
	120	36	120	36

Admissions on Merit basis | Registration fee Rs.10/-
MERIT LIST on 30-11-2022 | Cost of application Rs.90/-

Tuition fee as prescribed by AFRC | (Sd/-) Secretary & Correspondent

నేడు కరెంటు ఉండని ప్రాంతాలు

విశాలాంధ్ర-విజయవాడ : మొఘలరాజపురం సెక్షన్, లబ్బీపేట విద్యుత్ ఉపకేంద్రం 11 కేవీ ఎలక్ట్రిసిటీ కాలనీ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు, మెయింటినెన్స్ నిమిత్తంది. 30వ తేది బుధవారం ఉదయం 8 నుండి 10 గంటల వరకు పలు ప్రాంతాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీసీపీడీసీఎల్ విజయవాడ నగర కార్యనిర్వాహక ఇంజనీర్ బి.వి.సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ సరఫరా నిలిపివేయు ప్రాంతాలు ఎస్ఎస్ కన్వెషన్, ఫకీర్‌గూడెం రోడ్డు, జార్జిపేట, ప్రశాంత్ హాస్పటల్ ఏరియా, సిద్ధార్థ మహిళా కళాశాల రోడ్డు, బందర్‌రోడ్డు, డి అడ్రస్ మాల్ తదితర ప్రాంతాలు ఉన్నాయని పేర్కొన్నారు. ఆయా ప్రాంత విద్యుత్ వినియోగదారులు సహకరించగలరని కోరారు.

మున్సిపల్ పనితీరు భేష్

- మున్సిపల్ రిజనల్ డైరెక్టర్ సత్యనారాయణరావు

మాట్లాడుతున్న ఆర్‌జేడీ సత్యనారాయణరావు

విశాలాంధ్ర - గుడివాడ : తడిచేత్త పోడి చేత్తను వేరు చేసి ప్లాటేషన్ ద్వార నీటి శుద్ధి చేయడంలో గుడివాడ మున్సిపల్ పనితీరు బాగుం దని మున్సిపల్ రిజనల్ డైరెక్టర్ ఎన్‌వివి సత్యనారయణరావు అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమావేశాన్ని నిర్వహించి, పలు అంశలపై ప్రశ్నించారు. ఇంటిపన్ను, వాటర్ టాక్స్, జగనన్న కాలనీలు తదితర విషయలపై అరా తీశారు. టాక్స్ విషయంలో వచ్చిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేప్పాటారు. అనతరం అయనను కలసిన విలేకర్లుతో మాట్లాడుతూ మున్సిపల్ కమిషనర్ పనితీరు బాగుందన్నారు. 100శాతం తడి,పోడి చేత్త సేకరణ జరుగుందన్నారు. ఎన్‌జిటి మార్గదర్శకాల ప్రకారం పూర్తిగా ప్లాంటేషన్ ద్వార నీటిని సక్రమంగా ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పి.జె సంపత్‌కుమార్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రైల్వే మహిళల బ్యాడ్మింటన్‌లో సోనికా సాయికు రజత పతకం

విశాలాంధ్ర, విజయవాడ (గాంధీనగర్) : ఆల్ ఇండియా రైల్వే బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల బ్యాడ్మింటన్ డబుల్స్‌లో సోనికా సాయి రజత పతకాన్ని కైవసం చేసుకుంది.ఈనెల 25 నుండి 29 వరకు న్యూ ఢిల్లీలోని కర్నైల్ సింగ్ స్టేడియంలో ఆల్ ఇండియా రైల్వే బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ మహిళల బ్యాడ్మింటన్ పోటీలు జరుగుతున్నాయి.ఈ పోటీలలో విజయవాడ డివిజన్‌లోని ఇంజనీరింగ్ విభాగంలో పని చేస్తున్న పి.సోనికా సాయి ఎస్సీ రైల్వే మహిళా బ్యాడ్మింటన్ రైల్వే జట్టుకు ప్రాతినిధ్యం వహించింది.69వ ఆల్ ఇండియాలో పాల్గొంది.మంగళవారం జరిగిన డబుల్స్ బ్యాడ్మింటన్ ఈవెంట్‌లో ఉత్తర రైల్వేకు చెందిన ఏక్తా కలియాతో జతకట్టి అడింది.ఈవెంట్‌లో రజత పతకాన్ని గెలుచుకుంది. కీలకమైన ఫైనల్ మ్యాచ్‌లో 21-18 & 21-16 తేడాతో రియా ముఖర్జీ (ఎస్సీఆర్)&అనురా ప్రభుదేశాయ్ (ఉత్తర రైల్వే) చేతిలో పి.సోనికా సాయి-కమ్ ఏక్తా కలియా ఓడిపోయారు.ఈవెంట్‌లో ఆమె అత్యుత్తమ ప్రదర్శన కారణంగా, కుమ్. పి.సోనికా సాయి కూడా రాబోయే సీనియర్ నేషనల్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ కోసం ఇండియన్ రైల్వే బ్యాడ్మింటన్ జట్టుకు తాత్కాలికంగా ఎంపికైంది.ఈ సందర్భంగా డిఆర్ఎం శివేంద్ర మోహన్, ఏడిఆర్ఎంలు డి.శ్రీనివాసరావు(ఇన్ఫ్రాస్ట్రక్చర్) ఎమ్.శ్రీకాంత్ (ఆపరేషన్స్), డివిజనల్ స్పోర్ట్స్ ఆఫీసర్ & సీనియర్ డిఎస్‌సీ వల్లేశ్వర.బి.తొక్కలా,సీనియర్ డిఈఎన్-కో-అర్డినేషన్ ఈ.శాంతారామ్ అద్భుతమైన ప్రదర్శన ఇచ్చిన సోనికా సాయిను అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని అకాంక్షించారు.

లింక్ రోడ్ల నిర్మాణానికి ప్రతిపాదనలు

- ఏఎంసీ చైర్మన్ నాగ నర్సిరెడ్డి

విశాలాంధ్ర-తిరువూరు: తిరువూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో వ్యవసాయ భూములకు వెళ్లే రహదారుల అభివృద్ధికి నిధులు మంజూరు కోరుతూ మంగళవారం పాలకవర్గ సమావేశంలో తీర్మానించారు. ఏఎంసీ చైర్మన్ శీలం నాగ నర్సిరెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రూ.6 కోట్ల అంచనాతో లింక్ రోడ్లు అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. ఖరీఫ్ ధాన్యం విక్రయించే రైతులు, వ్యాపారులు విధిగా 2 శాతం మార్కెట్ చెస్ ను ఏఎంసి కి చెల్లించాలని, ఇందుకు అన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలని తీర్మానించారు. మార్కెట్ యార్డ్ లోని గోదాములలో ధాన్యం నిల్వచేసే రైతులకు రుణాల మంజూరుకు కూడా ప్రతిపాదించినట్లు చైర్మన్ నాగ నర్సిరెడ్డి తెలిపారు.

రోగుల చెంతకు వైద్య సేవలు

విశాలాంధ్ర-తిరువూరు: మండలంలోని రోలుపడిలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్యులు గ్రామంలోని రోగుల ఇళ్లకు వెళ్లి చికిత్స అందించారు. చౌటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కళ్యాణ్ చక్రవర్తి, పూజిత, రాజు గ్రామాల్లో దీర్ఘకాలిక రోగులు, వృద్ధులు కదలలేని స్థితిలో ఉన్న రోగులకు అవసరమైన వైద్య సేవలు అందించారు. గ్రామ సచివాలయంలో ఔట్ పేషెంట్లకు వైద్య పరీక్షలు చేసి మందుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెక్రెటరీ, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓటు నమోదుపై అవగాహన

విశాలాంధ్ర-వీరులపాడు: ఓటు నమోదు, మార్పులపై వీరులపాడు మండల తహశీల్దార్ జి.విక్టర్ బాబు బూత్ లెవల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. కొత్త ఓటర్ల నమోదు, మరణించిన వారి ఓటు తీసివేయటం, మార్పులపై నియమ నిబంధనలను, అనుసరించాల్సిన విధానాలను,సూచనలను బూత్ లెవెల్ అధికారులకు తహశీల్దార్ తెలియజేశారు.

భక్తులతో కిటకిటలాడిన ఆలయం

విశాలాంధ్ర- అవనిగడ్డ : మార్గశిర శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకుని మండల పరిధిలోని పులిగడ్డ లో వేంచేసి ఉన్న పురాతన వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ పామర్తి సీతారామయ్య పర్యవేక్షణలో ఆగమ పండితులు అగ్రహారం విఖనసాచార్యులు, ధన్వంతరాచార్యుల శ్యామ్ ప్రసాద్ దంపతులతో పాటు మరో 10మంది స్వామి కల్యాణోత్సవాన్ని కన్నుల పండుగగా జరిపారు. వెంకటేశ్వరస్వామికి స్నపన, సుప్రభాతసేవలు అనంతరం పంచామృత గోక్షీరాభిషేకాలు రుత్విక్లు నిర్వహిం యిద్యాలతో వెంకటేశ్వరుడి కల్యాణోత్సవాన్ని ఆగమ పండితులు నిర్వహించారు. భక్తులతో ఆలయం కిటకిటలాడింది

తిరుపతమ్మ, గోపయ్య స్వామి దీక్ష మాలధరణ, ఆలయ అభివృద్ధి పై సమావేశం

విశాలాంధ్ర - పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు లోవేంచేసి వున్న తిరుపతమ్మ అమ్మవారిఆలయచై ర్మన్ చాంబార్ లో ఆలయ ఈవో ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి,చైర్మన్ఇంజం. కేశవరావు ఆధ్వర్యంలో మంగళవారం పాలక మండల సభ్యులతోసర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ సంద ర్భం గా వారు మాట్లాడుతూ అమ్మవారి దేవస్థానం నందు 19 -12- 2022 నుంచి అమ్మవారి మండల మాల ధరణ దీక్ష ప్రారంభం అవుతుంది అని మరియు ది 09.12.2022 దేవస్థానమునందు జరగబోవు పలు అభివృద్ధి పనులకు స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను అధ్యక్షతన శం ఖు స్థాపనులు జరుగ నున్నాయి అని ఈ కార్యక్రమానికి గౌరవ ఉప ముఖ్యమంత్రి మరియు దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ. దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో శంకుస్థాపన చేయుటకు కార్యనిర్వహణాధికారి యన్ వి యస్ యన్ మూర్తి మరియు చైర్మన్ ఇంజం.కేశవరావు. ధర్మకర్తల మండలి సభ్యులు ఈ సమావేశం లో నిర్ణయించడమైనది. ఈ కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైద్యులు, ఆసుపత్రులపై దాడుల నిరోధానికి

ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి

ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ

విశాలాంధ్ర-విజయవాడ : వైద్యులు, ఆసుపత్రులపై దాడుల నిరోధానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ)ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా డాక్టర్ రవి కృష్ణ కోరారు. ఆయన రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మంగళ వారం విజయవాడలో ఐఎంఎ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐఎంఏ మన రాష్ట్రంలో 100 శాఖలలో ఇరవై వేల మంది సభ్యులున్నారని తెలిపారు. ఐఎంఏ ప్రైవేట్, ప్రభుత్వ,ఆరోగ్య శ్రీ పథకంలో సేవలు అందించే అందరు వైద్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్నారు. ఇటీవల కాలంలో ఆసుపత్రులపై, వైద్యులపై భౌతిక దాడులు అంతటా పెరిగి పోతున్నాయని,వాటిని నివారించి వైద్యులు తమ వైద్య సేవలు నిర్భయంగా స్వేచ్ఛగా ప్రశాంత వాతావరణంలో అందించేలా ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అందువలన2008లో రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన వైద్య రక్షణ చట్టంలో సవరణలు చేసి కనీస కరాగర శిక్ష ఏడు సంవత్సరాల మార్చాలని ప్రభుత్వానికి ఐఎంఏ విజ్ఞప్తి చేస్తుందన్నారు. ఆసుపత్రుల్లో రోగులు చనిపోయిన నష్టం జరిగిన సందర్భాలలో వైద్యులపై వైద్య నిర్లక్ష్యం కేసులు నమోదు చేసే సమయంలో సుప్రీంకోర్టు తీర్పులు పరిగణలోకి తీసుకుని కేసులు నమోదు చేయవలసి ఉంటుందన్నారు. ముగ్గురు వైద్య నిపుణుల కమిటీ ప్రాథమిక ఆధారాలు ఉన్నాయని నిర్ధారించిన తర్వాత మాత్రమే కేసులు నమోదు చేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఉందని తెలిపారు. ఆ సమయంలో కూడా వైద్యులని అరెస్టు చేయడానికి ఆస్కారం లేదని కూడా ఆ తీర్పులో పేర్కొనడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర పోలీస్ శాఖ ఉన్నతాధికారులకు ఈ విషయాలపై అన్ని జిల్లా పోలీసు అధికారులకు పోలీస్ స్టేషన్లకు నిర్దిష్టమైన ఒకే విధానం అమలు చేయాలని ఆదేశాలు జారీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైవేటు ఆసుపత్రిల ఆవశ్యకతను ప్రభుత్వం గుర్తించి ఈ ఆసుపత్రుల ఏర్పాటు చేసే సమయంలో ఉన్న వివిధ అనుమతులు,లైసెన్సులు ఏక గవాక్ష విధానంలో ఇవ్వాలని అందుకు అనుగుణమైన ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని ప్రభుత్వానికి కోరారు. ప్రస్తుత ప్రభుత్వం ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆరోగ్యశ్రీ పరిధిని విస్తృతం చేయటంతో పాటు విలేజ్ అర్బన్ క్లినిక్స్ ద్వారా వైద్యం ప్రజల దగ్గరికి తీసుకువెళు తున్నందుకు రాష్ట్ర ఐఎంఏ శాఖ తరుపున ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలిపారు. ఈ పథకం మరింత ఎక్కువగా ప్రజలకు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో అందుబాటులోకి తేవడానికి ప్రస్తుతం ఉన్న కనీస 50 పడకల నియమాన్ని 20 పడకల వసతి కలిగి ఒకటి లేదా రెండు స్పెషాలిటీలు ఉన్న ఆసుపత్రులను ఆరోగ్యశ్రీ అనుమతులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రములో ఉన్న 100 ఐఎంఏ శాఖల ద్వారా వైద్యులకు నిరంతర వైద్య విద్య కార్యక్రమాలు నిర్వహించి వారికి ఆధునిక వైద్య విజ్ఞాన శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నారు. వైద్యుల ఆధునిక పరిజ్ఞానం పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన నాణ్యమైన సరైన వైద్యం అందించడానికి ఆస్కారం ఏర్పడుతున్నది. ఈ కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి, పేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించడానికి ఐఎంఏ శాఖలకు సొంత భవనాలు నిర్మించడానికి ప్రభుత్వం స్థలాలు కేటాయించాలన్నారు. జాతీయ వైద్య దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో ప్రభుత్వ ప్రైవేటు రంగంలో ఉన్నత సేవలు అందించిన వైద్యులకు రాష్ట్రస్థాయి పురస్కారాలు ప్రవేశపెట్టాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఐఎంఏ ప్రధానకార్యదర్శి డాక్టర్ ఫణి భూషణ్ , రాష్ట్ర ఐఎంఏ ఫైనాన్సియల్ సెక్రటరి డాక్టర్ మంగళగిరి రవీంద్రనాథ్, ఐఎంఏ నగర అధ్యక్షులు డాక్టర్ ఎం ఏ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులపై చిన్న చూపు తగదు

- సమస్యల పరిష్కారానికి రాజీ లేని పోరాటం...
-ఎన్జీవో నేతలు ఏ విద్యాసాగర్, ఎండి ఇక్బాల్

విశాలాంధ్ర-విజయవాడ : ప్రభుత్వ పథకాలు సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలు వద్దకు తీసుకువెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్న ఉద్యోగులపై చిన్న చూపు తగదని, ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వంలో ఒక భాగంగా భావించి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి పరిష్కరించాలని ఏపీ ఎన్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఏ విద్యాసాగర్ కోరారు. విజయవాడ గాంధీనగర్ ఎన్జీవో హోమ్‌లో మంగళవారం జరిగిన ఏపీ ఎన్జీవో విజయవాడ నగర శాఖ సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విద్యాసాగర్ మాట్లాడుతూ ఉద్యోగులకు సంబంధించిన డీఏ, పీఆర్సీబకాయిల చెల్లింపు, జీపీఎఫ్, ఇన్సూరెన్స్, సరెండర్ లీవ్ వంటి వాటి పెండింగ్ బిల్లుల చెల్లింపు, సీపీఎస్ రద్దు అంశంతో పాటు అనేకమైన డిమాండ్లు సంవత్సరాల తరబడి అపరిష్కృతంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వంలో భాగమైన ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల పట్ల మంత్రులు చులకనగా మాట్లాడటం తగదన్నారు. అవసరమైతే కాళ్లు పట్టుకోవడం వంటి మాటలు ఆక్షేపణీయమన్నారు. ఇటువంటి సంఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఈ వ్యాఖ్యలు ఉ ద్యోగుల్లో తీవ్ర మనస్తాపానికి గురి చేశాయన్నారు. ఉద్యోగులు కోరుకునేది న్యాయమైన డిమాండ్లు మాత్రమేనని రావాల్సిన బకాయిలను మాత్రమే కోరుతున్నామన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్ విజయవాడ నగర శాఖకు ఘన చరిత్ర ఉందని రాష్ట్రంలో జరుగుతున్న అనేక ఉ ద్యోగ ఉపాధ్యాయ ఉద్యమాలకు విజయవాడ వేదికగా నిలిచిందన్నారు. ఉద్యమాలను విజయవంతం చేయడంలో ఎన్జీవో నగర శాఖ జిల్లా నాయకత్వంతో పాటు ముఖ్య భూమికను పోషిస్తుందన్నారు. ఎల్లప్పుడు ఉద్యోగులకు అందుబాటులో ఉంటూ ఉద్యోగుల సమస్యల పట్ల నిరంతర కార్యాచరణ చేస్తుందని కొనియాడారు. ఉద్యోగ సమస్యలతో పాటు సామాజిక కార్యక్రమాలలో నగర శాఖ కార్యవర్గం చురుకైన పాత్ర పోషించి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. రానున్న రోజుల్లో తీసుకునే కార్యచరణకు కూడా సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నగర శాఖ అధ్యక్ష కార్యదర్శులు జె. స్వామి, కె. సంపత్‌కుమారులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా కార్యవర్గం చేపట్టిన కార్యక్రమాల ప్రగతి నివేధికను సమర్పించి జమా ఖర్చుల వివరాలను వివరించారు.సర్వసభ సమావేశంలో నగర శాఖ సహా అధ్యక్షులు బివి రమణ, కోశాధికారి ఎస్కె నజీరుద్దీన్, ఆర్గనైజింగ్ సెక్రటర్ వివి ప్రసాద్, ఉపా అధ్యక్షులు బి రాజా చౌదరి, వై రవి, ఎస్కె కాసిమ్ సాహెబ్, కె. శివలీల, సంయుక్త కార్యదర్శులు ఎన్ దుర్గరావు, కెఆర్ఎస్ గణేష్, సిహెచ్ సివిఆర్ ప్రసాద్, జి వెంకటేశ్వరరావు, డిఇసి మెంబర్లు కె. శివశంకర్, భాస్కర్ నాయుడు, ఎ నాగరాజు, జిల్లా తాలుక యూనిట్ల కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి హజరత్తయ్య గుప్తా

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : బహుముఖ ప్రజ్ఞాశాలిగా అనేక రంగాలలో కీర్తి గడిస్తూ న్యాయవాద వృత్తిలో,సేవా రంగంలో సైతం మహోన్నతంగా నిలబడటమే కాక, ఆధ్యాత్మిక,ధార్మిక తత్వాన్ని నింపుకుంటూ విశిష్ట వ్యక్తిత్వం,ప్రేమ, కరుణ,జాలి,ఆప్యాయతలతో కొనసాగటం వాసవి క్లబ్స్ ఇంటర్నేషనల్ పూర్వ అంతర్జాతీయ అధ్యక్షుడు డాక్టర్ వేముల హజరత్తయ్య గుప్తాకు మాత్రమే దక్కిందని పలువురు వక్తలు గుప్తాను ప్రశంసిస్తూ ప్రసంగించారు. బెంగుళూర్ చామరాజ్ పేట,శ్రీ సమాజ్ కాన్ఫరెన్స్ హాలులో మంగళవారం జరిగిన కార్యక్రమంలో వారు గుప్తాని గజమాలాలంకృతులను చేసి జ్ఞాపికను ప్రదానం చేసారు. సభాధ్యక్షులుగా వాసవి క్లబ్స్ గవర్నర్ డాక్టర్ ఝాన్సీరాణి వ్యవహరించగా వేదికపై అతిథులుగా కర్నాటక శాసనమండలి సభ్యులు శరవరన్,అంతర్జాతీయ వాసవి క్లబ్స్ నాయకులు రవిచంద్ర,ఎఎ గుప్త, గోవిందరాజులు,డాక్టర్ సుధారాణి,శింగ్రి, సరలాంబ,త్రిలోక్, నారాయణమూర్తి తదితర ప్రముఖులు గుప్తాను అభినందిస్తూ ప్రసంగించారు. గుప్తా స్పందించి ప్రసంగిస్తూ అందరి అభిమానాన్ని పొందడం గత జన్మ సుకృతం అని వాసవి అమ్మవారి కృపాకటాక్ష వీక్షణమేనని,భగవంతుని ఆజ్ఞానుసారమే జీవితమని నమ్ముతున్న తనకు వివిధ రంగాల వారికి సేవ చేసే భాగ్యం లభించిందని అలాగే కొనసాగుతానని అన్నారు.

రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది అత్యుత్తమ పనితీరు

- రైల్వేకు రూ.4.53 కోట్లు ఆదాయం



విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : రైల్వే టికెట్ చెకింగ్ సిబ్బంది తమ విధినిర్వహణలో అత్యుత్తమ పనితీరు ప్రదర్శించి రైల్వేకు రూ. 4.53 కోట్లు అదాయం సమకూర్చిన వారికి మంగళవారం మెరిట్ సర్టిఫికేట్‌లను సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రామ్‌బాబు అందజేశారు.ఈ సందర్భంగా సీనియర్ డీసీఎం మాట్లాడుతూ డివిజన్‌లోని టిక్కెట్ చెకింగ్ సిబ్బంది గత అక్టోబర్‌లో అద్భుతంగా పనిచేసినందుకు అభినందించారు.ప్రధానంగా గతనెల 17న రైలు నం.13351 అలెప్పి-ధన్‌బాద్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రసవ నొప్పులతో బాధపడుతున్న మహిళకు వైద్య సహాయం అందించటంతో పాటు 108కి కాల్ చేసి వైద్య సహాయం చేసి ప్రభుత్వ అసుపత్రికి తరలించి విధినిర్వహణలో మానత్వం చూపిన జి. జ్యోతి(టిటిఇ/స్లీపర్) ప్రత్యేక ప్రశంసా పత్రాన్ని అందించామన్నారు.అలాగే స్లీపర్ డిపోలో టికెట్ చెకింగ్ సిబ్బందిని ప్రోత్సహించడానికి,మెరుగైన పనితీరును కనబరచడానికి వారికి ప్రతి నెలా మెరిట్ సర్టిఫికెట్‌లను అందజేస్తూ మరింత సేవ చేయటానికి ప్రోత్సహిస్తున్నామన్నారు.స్లీపర్ డిపో,టిక్కెట్ చెకింగ్ సిబ్బంది వ్యక్తిగత పని తీరును మెరుగుపరు చుకుంటూఅప్రమత్తంగా విధి నిర్వహణలో ప్రయాణీకుల అవసరాలకు అనుగుణంగా ఉండాలని సూచించారు. డివిజన్‌లోని టికెట్ చెకింగ్ సిబ్బంది మొత్తం 70,273 కేసులు నమోదు చేశారని, స్పెషల్ టిక్కెట్ చెకింగ్ డ్రైవ్‌లు, స్క్వాడ్, సర్‌ప్రైజ్, సిబ్బంది రెగ్యులర్ తనిఖీల ద్వారా రూ.4.53 కోట్లు అదాయం వచ్చినట్లు పేర్కొన్నారు.మెరిట్ సర్టిఫికేట్‌లు పొందిన వారు టిటిఇ(స్లీపర్) ఆర్.శ్రీనివాస్ 225 కేసులు ద్వారా రూ. 1,21340ఎ. సురేష్ బాబు టిటిఇ(స్లీపర్) 245 కేసుల ద్వారారూ. 1,14,690,బి. ముఖేష్ కుమాన్ టిటిఇ(స్లీపర్) 127 కేసులు ద్వారా రూ. 1,00,700,ఎస్. వెంకట్ రావు (టిటిఇ/ స్లీపర్) 99 కేసుల ద్వారా రూ. 1,00,075, కె శేషాద్రి(టిటిఇ/స్లీపర్) 178 కేసుల ద్వారా రూ. 99,425ఉన్నారు.

అనాథల మధ్య పారిశ్రామికవేత్త బొండాడ రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలు

- 75 మంది అనాథ పిల్లలకు నూతన వస్త్రాలు అందజేత
- పారిశ్రామికవేత్త బొండాడ సేవలను ప్రశంసించిన ప్రముఖులు

అనాథతో బొండాడ రాఘవేంద్రరావు

విశాలాంధ్ర-అవనిగడ్డ : దివిసీమ చెందిన ప్రముఖ పారిశ్రామిక వేత్త బొండాడ రాఘవేంద్రరావు జన్మదిన వేడుకలను అనాధ పిల్లల మధ్య జరుపుకున్నారు. ఏలూరు జిల్లా లోని హనుమాన్ జంక్షన్ ఆశా జ్యోతి స్పెషల్ నీడ్స్ చిల్డ్రన్ హెూమ్ లో అనాధ పిల్లల మధ్య మంగళవారం ఆయన కేక్ కట్ చేసి పుట్టిన రోజు వేడుకలు చేసుకున్నారు. అనాధ పిల్లలకు స్వయంగా భోజనం వడ్డించారు. అనంతరం 75 మంది అనాధ పిల్లలకు నూతన వస్త్రాలు, స్వీట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి పిల్లలను చూసుకోవడం చాలా కష్టమైన విషయమని, ఇలాంటి పిల్లల మధ్య జరిగిన ఈ జన్మదిన వేడుకలను జీవితాంతం గుర్తించు కుంటానని చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల పిల్లలకు ఎంతో ఓర్పుతో సేవలందిస్తున్న ఆశా జ్యోతి సంస్థ సేవలను కొనియాడారు. సంస్థకు తనవంతు సహాయం గా కాంపౌండ్ వాల్ నిర్మిస్తానని చెప్పారు. రెడ్ క్రాస్ సంస్థ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు వంగర శేషగిరిరావు మాట్లాడుతూ ప్రముఖ పారిశ్రామిక వేత్తగా గుర్తింపు పొందిన బొండాడ రాఘవేంద్రరావు మంచి మనసున్న వ్యక్తిగా ఇరు తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని కొనియాడారు. పలు అనాధ శరణాలయలకు సహాయం అందించడం తో పాటు ఎందరో పేద విద్యార్థులకు స్కాలర్షిప్ లు అందించి వారి భవిష్యత్తుకి బంగారు బాటలు వేస్తున్నారన్నారు. కోవిడ్ సమయంలో పలు జిల్లాల్లో రెడ్ క్రాస్ సంస్థ ద్వారా కోటి రూపాయల వరకూ సేవలకు ఖర్చు చేశారన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ భిశ్వభూషన్ హరిచంధన్ నుండి ప్రతిష్ఠాత్మక బంగారు పతకం అందుకోడం దివిసీమకు గర్వకారణం అన్నారు. ఇలాంటి వారిని ఆదర్శంగా తీసుకుని కొంతమంది సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆశా జ్యోతి కార్యదర్శి మాధవీలత, అధ్యక్షులు వెంకటస్వామి, కార్యవర్గ సభ్యుడు బి.వి.ఎస్. కుమార్ పాల్గొన్నారు.

కప్పలదొడ్డి గ్రామంలో ఆర్థిక సాయం

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు మండలం కప్పలదొడ్డి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త బళ్ళ నాగమల్లేశ్వరరావు గారు అనారోగ్య కారణాలతో మృతిచెందగా వారి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ రూ.5వేల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గోపి నాగబాబు గారు జిల్లా ఉపాధ్యక్షులు కట్ట మునేశ్వరావు బేతాళ స్వామి అట్లూరి శ్రీను గోట్రు ప్రభాకర్ గొడవర్తి శ్యామ్ కృష్ణ పాల్గొన్నారు.

షిరిడి సాయికి కోటి రుద్రాక్ష అభిషేకం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : ఆంధ్ర షిరిడీగా పిలవబడుతున్న ముత్యాలంపాడు శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలో శివకేశవ స్వరూపంగా కొలువైయున్న సమర్థ సద్గురువు షిరిడి సాయినాధునికి శోభకృత్ నామ నూతన తెలుగు సంవత్సరారంభ పర్వదినాలలో మార్చి 28వ తేదీన కోటి రుద్రాక్ష అభిషేకం నిర్వహిస్తున్నట్లు మందిర గౌరవాధ్యక్షులు డాక్టర్ పి గౌతమ్ రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం షిరిడి సాయి మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 28వ తేదీ మంగళవారం ఉదయం మూడు గంటల నుంచి రాత్రి పది గంటల వరకు నిర్విరామంగా రుద్రాక్షాభిషేక కార్యక్రమం కొనసాగుతూనే ఉంటుందని తెలిపారు.

పేద విద్యార్థులను ఆదుకునేందుకు దాతలు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి

విశాలాంధ్ర-విజయవాడ (లబ్బీపేట) : పేద ప్రజలు, విద్యార్థులను ఆదుకు నేందుకు దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరింత ముందుకు రావాలని రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 చైర్మన్ సౌరబ్ పిలుపు నిచ్చారు. రౌండ్ టేబుల్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం అమృత హస్తం సహకారంతో పేదలకు అన్నదానం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రౌండ్ టేబుల్ ఇండియా ఏరియా 9 చైర్మన్ సౌరబ్ పేదలకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టేబుల్ ఇండియా దేశవ్యాప్తంగా 136 నగరాలలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 390 కోట్ల రూపాయల వ్యయంతో వేలాది తరగతి గదులను నిర్మించినట్లు ఆయన తెలియజేశారు. తమ సంస్థ పేద విద్యార్థులు విద్యను అభ్యసించేందుకు ఎంతగానో ప్రోత్సహిస్తూ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, పలు పాఠశాలలు కూడా నిర్మించి కనీస సదుపాయాలు అయిన టాయిలెట్స్, లైబ్రరీలు నిర్మించడం జరిగిందన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా కిచెన్ లో భాగంగా దేశవ్యాప్తంగా పది రోజుల పాటు ప్రతిరోజు 150 మందికి అన్నదానం చేయాలని లక్ష్యంగా విజయవాడ నగరంలో అమృత హస్తం సహకారంతో ఈ అన్నదాన కార్యక్రమం నిర్వహించామని చెప్పారు. అనంతరం రౌండ్ టేబుల్ ఇండియా విజయవాడ చైర్మన్ జి. హర్ష మాట్లాడుతూ తమ సంస్థ తరపున విజయవాడ నగరంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఇందులో భాగంగా 60 వేల రూపాయలు అమృత హస్తం ట్రస్టు కు ఇవ్వడం జరిగిందని పది రోజుల పాటు ఈ ట్రస్ట్ పేద ప్రజలకు అన్నదానం చేస్తుందని వివరించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడమే తమ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రౌండ్ టేబుల్ ఇండియా నేషనల్ కోఆర్డినేటర్ కౌశిక్ లేడీస్ సర్కిల్ చైర్పర్సన్స్ విమల, డాక్టర్ ప్రశాంతి, సంస్థ ప్రతినిధులు కాట్రగడ్డ మోహన్, కరణ్ దీప్ సింగ్ చలసాని బాబ్జి, అమృత హస్తం ట్రస్ట్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడి మృతి

విశాలాంధ్ర-విజయవాడ (క్రైమ్): విద్యుదాఘాతంతో భవన నిర్మాణ కార్మికుడు మృతి చెందిన ఘటన మంగళవారం విజయవాడ మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం న్యూరాజరాజేశ్వరిపేటకు చెందిన ఎస్.పైడియ్య(38), దానమ్మ దంపతులు భవన నిర్మాణ కార్మికులుగా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. మారుతీనగర్‌లోని వీరయ్యవీధిలో ఓ భవన నిర్మాణ పనులు చేస్తున్నారు. రెండవ అంతస్తులో భవన నిర్మాణ పనులు జరుగుతున్నాయి. భార్యభర్తలతో మరోక వ్యక్తి పనులు చేస్తున్నారు. ఈతరుణంలో పైడియ్య పిట్టగోడకు పనులు చేస్తున్న సమయంలో పక్కనే ఉన్న కరెంట్ వైర్ తగిలి భవనం పై నుండి కిందకు పడిపోయాడు. భవన యజమాని, స్థానికులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందాడని వైద్యులు నిర్ధారించారు. భార్య కళ్ళముందే భర్త చనిపోవడంతో ఆమె రోదనకు అంతులేకుండా పోయింది. ఈమేరకు మాచవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో చెల్లించాలి

సబ్ ట్రెజరీ అధికారి మెమోరాండం ఇస్తున్న ఉపాధ్యాయులు

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలం ఉపాధ్యాయుల జీతాల బిల్లులను మంజూరు చేయడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారంటూ ఉపాధ్యాయ సంఘ నాయకులు మంగళవారం ఆందోళన వ్యక్తం చేశారు. మొవ్వ సబ్ ట్రెజరీ కార్యాలయానికి ఎస్ టి యు, యుటిఎఫ్, ఏపీటీఎఫ్ నాయకులు తరలి వచ్చి సబ్ ట్రెజరీ అధికారి శ్రీనివాస్ ను కలిసి జీతాల ఆలస్యానికి కారణం బిల్ ను సకాలంలో పంపించకపోవడమే నని ఆరోపించారు. బిల్ ను వేగవంతంగా సి ఎఫ్ ఎం ఎస్.కు పంపించాలని సూచించుతూ వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొవ్వ మండల విద్యాశాఖ అధికారి ఈ నెల నవంబర్ 21 వ తేదీనే జీతాల బిల్ ను ట్రెజరీ కార్యాలయానికి పంపించారని,కానీ నేడు 29 వ తేదీ వచ్చినా ట్రెజరీ అధికారులు ఆ బిల్ ను ఇప్పటికి సీఎం ఎఫ్ఎస్.కు పంపించకపోవడంపై ఆందోళన వ్యక్తం చేశారు.గత నెలలో కూడా జీతాల బిల్ ఆలస్యంగా పంపించడం వలన ఆ నెల రెండో వారం వరకు జీతాలు జమ కాలేదని వాపోయారు.జీతాల ఆలస్యం వలన ఈఎంఐచెల్లింపులు,,అపరాధపువడ్డీలు,ఇంటి అద్దె చెల్లింపులకోసం అప్పులు చేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.మొవ్వ మండలంలోగత కొన్ని నెలలుగా జీతాల చెల్లింపు ఆలస్యం అవుతోందని ఇకనైనా అధికారులు అలసత్వం విడనాడి ఒకటో తేదీనే జీతాలు చెల్లింపుకు కృషి చేయకపోతే ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు ముప్వ సబ్ ట్రెజరీ అధికారిని కలిసిన వారిలో ట్రెజరీ అధికారిని కలిసిన వారిలో ఎస్ టి యు నాయకులు కే మాధవరావు, శ్రీనివాస రావు, శ్యామ్యూల్. యుటిఎఫ్ నాయకులు శివ కుమార్,శివ నాగరాజు,రత్నగిరి,%ర్రాలీ% ఏపీటీఎఫ్.నాయకులు తమ్ము నాగరాజు,వర ప్రకాష్, సీనియర్ ఉపాధ్యాయులు శీనయ్య మాస్టారు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర- ఎ.కొండూరు : ఇబ్రహీంపట్నం- జగదల్ పూర్ జాతీయ రహదారిపై ఎన్టీఆర్ జిల్లాఎ.కొండూరు మండలం కంభంపాడు గ్రామ శివారులో బైక్ అదుపు తప్పి యువకుడు దుర్మణం చెందిన సంఘటన ఇది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారంతెలంగాణ రాష్ట్రం పెనుబల్లి మండలం మండల పాడు గ్రామానికి చెందిన గద్దం నాగరాజు(27) మండలంలోని రామచంద్రపురం గ్రామ శివారు కోమటికుంట, కాసారంలో ఉన్న బంధువుల ఇంటికి వెలుతుండగా కంభం పాడు గ్రామ శివారులో బైక్ అదుపుతప్పి కిందపడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్ర గాయాలైన నాగరాజు అక్కడికక్కడే దుర్మరణం చెందాడు.శవానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం తిరువూరు ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపు తున్నట్లు ఎస్సై ఆర్. అంకారావు తెలిపారు.

ఘనంగా సుబ్రహ్మణ్య స్వామి షష్ఠి

విశాలాంధ్ర-నందిగామ: నందిగామ పట్టణంలో మంగళవారం సుబ్రహ్మణ్య షష్టి మహోత్సవాలు రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఘనంగా నిర్వహించారు.పట్టణంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో బాలసుబ్రమణ్య స్వామి ఉత్సవాల్లో భాగంగా ఆలయ ఈవో ధూళిపాళ్ళ సుబ్రమణ్యం, ఆలయ చైర్మన్ వాసిరెడ్డి మురళి రాఘవ కృష్ణ పర్యవేక్షణలో అర్చక స్వాములు బాలకృష్ణ శాస్త్రి,కే ప్రసాద్ శర్మ ,పవన్ కుమార్ శర్మల ఆధ్వర్యంలో బాలసుబ్రమణ్య స్వామి వారికి పంచామృత అభిషేకాలు, సహస్రనామ అర్చన,విశేష అలంకరణలు, సుబ్రమణ్య పూజలు వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, నందిగామ శివారు గాంధీనగర్ లో కుమారస్వామి అభిషేకాలు, విశేష అర్చనలు వల్లి దేవసేన సమేత సుబ్రమణ్య స్వామి కళ్యాణం కన్నుల పండుగ జరిగినది.